# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 1 అక్టోబర్ 2024

సంపుటి: 14, సంచిక: 180, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## దసరాకు ఆరు వేల బస్సులు



హైదరాబాద్ సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్) దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆరు వేల ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనుంది. ఈ ప్రత్యేక బస్సులు ప్రస్తుత ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు, వివిధ ప్రాంతాలకు మరింత సౌకర్యంగా ప్రయాణం చేసేందుకు సర్వసాధారణమైన మార్గాల్లో ..మిగతా 2లో

### కోర్టుల్లో ఎన్నాళ్లు కొట్లాడినా
## లాయర్లకే లాభం

విడాకులు తీసుకుని ఉద్యోగం చేయండి

విద్యావంతురాలైన ఓ మహిళకు సీజేఐ సూచన



2

## లడ్డూల్లో కల్తీపై...
# ఆధారాలు ఏవి?

### కల్తీ నెయ్యి సరే... లడ్డూలను పరీక్షలకు పంపించారా!

దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి

లడ్డూల్లో కల్తీ జరిగిందని ఎలా గుర్తించారు

లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై ఆధారాలు ఉన్నాయా

వివరాలు తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటిస్తారు

సిట్ దర్యాప్తుపైనా అనుమానాలు వ్యక్తం చేసిన సుప్రీం ధర్మాసనం



లడ్డూలను పరీక్షలకు పంపకుండా, లడ్డూలో కల్తీ అని చంద్రబాబు ఎలా ప్రకటిస్తారు

కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 30(నిఘా న్యూస్) తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవు పలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీం కోర్ట్ నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహత్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధర్మాసనం అభిప్రాయపడిరది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ..మిగతా 2లో



### హద్దులు మీరి
## ప్రవర్తిస్తున్న హైడ్రా

జైలుకు పంపితే అర్థమవుతుంది.. ఆదివారం కూల్చివేతల హడావుడెందుకు

ఆదివారం కూల్చివేతలు ఉండొద్దన్న విషయం తెలియదా

తహశీల్దార్ ఆర్డరిస్తే కోర్టును, చార్మినార్‌ను కూల్చేస్తారా?

48 గంటల సమయమిచ్చి 40 గంటల్లో ఎందుకు కూల్చారు

అవసరమైతే జీవో 99ను రద్దు చేస్తాం.. హైడ్రా కమిషనర్‌కు కోర్టు అక్షింతలు

హైదరాబాద్ సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్) చెరువులు, కుంటల్లోని అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రాకు హైకోర్టు అక్షింతలు వేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసు ఉన్నతాధికారి, తహశీల్దార్ స్థాయి రెవెన్యూ అధికారులపై హై కోర్టు తీవ్ర స్థాయిలో మండిపడింది. హడావుడి చేస్తూ కూల్చి వేతలు చేపడుతున్న వారందరిని చంచల్ గూడ, చర్లపల్లి పంపిస్తే అప్పుడు అర్థం అవుతుందంటూ ..మిగతా 2లో

## ఉచిత ఇసుకకు కట్టుబడి ఉన్నాం

అక్టోబర్ 15 నుంచి పూర్తి స్థాయిలో ఇసుక

మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

2

### కాంగ్రెస్ హామీలను...
## మరచినట్లు నటిస్తున్న రేవంత్

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 1000 మంది రైతుల ఆత్మహత్యలు

రుణామఫీపై రైతులను మోసం చేసిన ప్రభుత్వం

ఇందిరాపార్క్ వద్ద దర్నాలో బీజేపీ నేతల విమర్శలు



2

## కేటీఆర్.. బట్టలూడ దీసి పరిగెట్టిస్తా

ట్రోలింగ్ వీడియోలను మీ చెల్లికి, తల్లికి చూపించు

కంటతడి పెట్టిన మంత్రి కొండా సురేఖ

ట్రోలింగ్ పట్ల భావోద్వేగానికి గుర్రైన మంత్రి



హైదరాబాద్ సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్) మంత్రి కొండా సురేఖ కంటతడి పెట్టారు. తనపై ట్రోలింగ్ వ్యవహారంపై సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఆమె తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. పలుమార్లు కంటతడి పెట్టారు. తనపై ట్రోలింగ్ పట్ల మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. కేటీఆర్ ఖబడ్దార్, ఖబడ్దార్ కేసీఆర్ అని ఆమె హెచ్చరించారు. ఈ ట్రోలింగ్ వీడియోలను వి చెల్లికి, తల్లికి చూపించు కేటీఆర్ అని అన్నారు. ఇకపై ట్రోలింగ్ చేస్తే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. అన్ని పార్టీల వాళ్లు తనను అక్కా అని, తన భర్తను బావ అని పిలుస్తారని ఆమె చెప్పారు. ఇంకోసారి ఇలా చేస్తే కేటీఆర్ బట్టలు ఊడదీసి పరిగెత్తిస్తామని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. రఘునందన్ కాల్ చేసి క్షమించమని అడిగాడని, ..మిగతా 2లో

### మూసీ ప్రక్షాళన
## భారీ కుంభకోణం

లక్షన్నర కోట్లు పెట్టి ఏం సాధిస్తారు.. ఇళ్లు ఇస్తామని ఇప్పుడు కూలుస్తారా

మూసీలో పట్టాలు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ.. రేవంత్ తీరుపై మండిపడ్డ కేటీఆర్



హైదరాబాద్ సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్) మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. లక్షన్నర కోట్లు కర్చు పెట్టి ఎవరిని ఉద్ధరిస్తారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ 'మూసీ ప్రాజెక్టు విషయంలో సీఎంని ప్రశ్నిస్తున్నా. మేం మొత్తం దేశంలో ఉండే అన్ని ప్రాజెక్టుల వివరాలు తెప్పించాం. నామామీ గంగే డీపీఆర్, ప్రాజెక్ట్ వివరాలు.. ప్రాజెక్టు పూర్వపరాలు తెప్పించాం. నమావి గంగే ప్రాజెక్టుపై ఆసక్తితో వివరాలు ..మిగతా 2లో


### డీఎస్సీ పోస్టులకు
## 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్

అక్టోబర్ 9న నియామకపత్రాలు: సీఎం రేవంత్ రెడ్డి

డీఎస్సీ-2024 ఫలితాల విడుదల




హైదరాబాద్ సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్) తెలంగాణ డీఎస్సీ ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ చేతుల మీదగా సోమవారం (సెప్టెంబర్ 30) విడుదలైన సంగతి తెలిసిందే. డీఎస్సీ-2024 ఫలితాల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 11,062 టీచర్ ఉద్యోగాల భర్తీకి విశేష కృషి చేసిన అధికారులకు నా అభినందనలు. 1:3 ప్రాతిపదికన ఫలితాలు ఫలితాలు విడుదల చేసాం. దసరా లోపు ఫైనల్ నియామకాలు పూర్తి చేస్తాం. అంతా సవ్యంగా జరిగితే అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందిస్తాం. గత ప్రభుత్వం పదేళ్లలో ఒకే ఒక సారి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. పదేళ్లలో వాళ్లు చేపట్టిన ఉపాధ్యాయ నియామకాలు కేవలం 7,857 మాత్రమే. విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన గత ప్రభుత్వానికి లేదు. మేం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియ ..మిగతా 2లో



### కేసుల దర్యాప్తుపై
## చంద్రబాబు సమీక్ష

అమరావతి సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లోని దర్యాప్తు, విచారణ సంస్థలతో సచివాలయంలో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పలు కేసుల విచారణ, వాటి దర్యాప్తునకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఫైబర్ నెట్, మదనపల్లెలో ఫైళ్ల దగ్ధం, ఇసుక దోపిడీకి సంబంధించిన కేసులపై ఆరా తీశారు. మదనపల్లె ఫైల్స్ దగ్ధం కేసుపై సీఐడీ విచారణ జరుపుతోంది. దీనికి సంబంధించి రాష్ట్రంలో చేపట్టిన చర్యలతో పాటు కేసు పురోగతిపై చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో జరిగిన ఇసుక దోపిడీపైనా విచారణ జరుగుతోంది. దీనిపైనా సీఎం వాకబు చేశారు. మద్యం కుంభకోణంపైనా సంబంధిత అధికారులను చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, డీజీపీ ద్వారకా తిరుమలరావు, హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్, విజిలెన్స్ డీజీ, సీఐడీ చీఫ్ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని కీలక కేసులపై దర్యాప్తు చేపట్టింది. అయితే, ఆ దర్యాప్తులో ఇప్పటి వరకు సాధించిన పురోగతి ఏంటంటూ ఆరా తీశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ..మిగతా 2లో




## పట్టభద్ర ఓటర్ల నమోదుకు నోటిఫికేషన్

2


### నేడు మెట్ల మార్గంలో
## తిరుమలకు పవన్

ప్రాయశ్చిత్త దీక్షను ముగించనున్న పవన్ కళ్యాణ్



తిరుమల సెప్టెంబర్ 30(నిఘా న్యూస్) డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం తిరుమలకు రానున్నారు. శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉపముఖ్యమంత్రి ప్రాయశ్చిత్త దీక్ష విరమణ సందర్భంగా తిరుమలకు వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు తిరుమల్లోనే ఉండనున్నారు. సాయంత్రం అలిపిరి పాదాల మండపం వద్ద ప్రత్యేక పూజలు చేయనున్నారు. రాత్రి నడక మార్గం గుండా తిరుమలకు పవన్ చేరుకోనున్నారు. అక్టోబర్ 2 ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు. దర్శనాంతరం లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేస్తారు. అక్కడి నుంచి ..మిగతా 2లో

# లడ్డూల్లో కల్తీపై ఆధారాలు ఏవి?



మొదటి పేజీ తరువాయి...

ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది. ఈ మేరకు తిరుమల లడ్డూ వివాదంపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. తిరుమల స్వామివారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి నట్లు ఆరోపణలు నేపథ్యంలో ఈ అంశంలో నిజం నిగ్గూ తేల్చాలంటూ బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిపింది. తత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఎన్‌డీడీబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘోర అపచారం జరిగిన నేపథ్యంలో శ్రీవారి ఆలయంలో శాంతి హెూమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించింది. అలాగే సంప్రోక్షణ కార్యక్రమాన్ని సైతం చేపట్టింది. అందులోభాగంగా ఆనంద నిలయంతో పాటు తిరుమల మాఢవీధుల్లో సైతం సంప్రోక్షణ నిర్వహించింది. మరోవైపు తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారాన్ని ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. గుంటూరు ఐజీ సర్వ శ్రేష్టి త్రిపాఠి నేతృత్వంలో సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో శనివారం సిట్ బృందం తిరుమల చేరుకుని తన దర్యాప్తును ప్రారంభించింది.




## డీఎస్సీ పోస్టులకు 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్

మొదటి పేజీ తరువాయి...

మొదలు పెట్టాం. విద్యకు మా ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుంది. నిర్వహణ నుంచి నియామకాల వరకు 65 రోజుల్లో 11062 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తున్నాం. ఇది విద్యపై మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. తెలంగాణలో పేదలకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్నదే మా ఆకాంక్ష. అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే 30వేల ఉద్యోగాల నియామక పత్రాలు అందించాం. నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకుని టెట్ నిర్వహణ తర్వాతే డీఎస్సీ నిర్వహించాం. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసాం. త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలు ప్రకటించి తెలంగాణ పునర్నిర్మాణం లో వారిని కూడా భాగస్వామ్యం చేస్తాం. మొదటి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్నాం. టీచర్ ఉద్యోగం కేవలం ఒక ఉద్యోగం కాదు.. అది ఒక భావోద్వేగం. గత పదేళ్లలో విద్య నిర్లక్ష్యానికి గురైంది. మేం వచ్చాక విద్యాశాఖకు నిధుల కేటాయింపు పెంచాం. భవిష్యత్ లో నిధులు కేటాయిస్తాం. గత ప్రభుత్వం స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించలేదు. అందుకే మా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తోంది. 100 నియోజకవర్గాల్లో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్ మధిరలో ఏర్పాటు చేస్తున్నాం. గత ప్రభుత్వం టీచర్ల పదోన్నతులు, బదిలీలు చేపట్టలేదు. మా ప్రభుత్వం వివాదాలకు తావు లేకుండా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసింది. కొన్ని రాజకీయ పార్టీల మీడియాలు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై మాపై దుష్ప్రచారం చేస్తున్నాయి. పదేళ్ల ప్రభుత్వంలో ఉన్నవాళ్ళు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు. అందుకే ఈ ఉపద్రవం వచ్చింది. వాటన్నింటిని పరిష్కరించుకుంటూ మేం ముందుకెళు తున్నాం. విద్యపై పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి అని మేం భావిస్తున్నాం. విద్యార్థుల సంఖ్యతో ప్రమేయంలేకుండా ప్రభుత్వ పాఠశాలలు నిర్వహిస్తాం. పేదలకు విద్య అందించడమే మా విధానం. పాఠశాల ఫీజుల నియంత్రణపై త్వరలో కమిటీ వేస్తామని సీఎం రేవంత్ ఈ సందర్భంగా తెలిపారు.




## కాంగ్రెస్ హామీలను... మరచినట్లు నటిస్తున్న రేవంత్

హైదరాబాద్ సెప్టెంబర్ 30(నిఘా న్యూస్) ఇచ్చిన హామీలు మరిచావా మరిచిపోయినట్లు నటిస్తున్నావా అంటూ భాజపా శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 1000 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. రైతు హామీల సాధన కోసం భాజపా ప్రజా ప్రతినిధులు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద 24 గంటల దీక్ష చేపట్టారు. రేపు ఉదయం పదకొండు గంటల వరకు జరిగే ఈ దీక్షను ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. అన్నదాతలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, గోడెం నగేష్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, పాల్వాయి హరీశ్‌బాబు దీక్షలో కూర్చున్నారు. ఈసందర్భంగా ఏలేటి మాట్లాడుతూ రైతులు ఓట్లేస్తే కాంగ్రెస్ గెలిచిందని గుర్తు చేశారు. రుణమాఫీ పూర్తిగా సాధ్యం కాదని తెలిసి కూడా కాంగ్రెస్ నేతలు హామీలు ఇచ్చారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కటి కూడా పూర్తి చేసే సత్తా కాంగ్రెస్‌కు లేదని గతంలోనే చెప్పానని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మాత్రమే పూర్తిగా అమలు చేశారన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి అప్పట్లో కేసీఆర్ కూడా పూర్తి చేయలేదు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి హామీని కూడా ఆయన నెరవేర్చలేదు. రూ.లక్ష రుణమాఫీకి రూ.24 వేల కోట్లు అవసరమైతే.. కేవలం రూ.14 వేల కోట్లు ఇచ్చారు. అని ఈటల అన్నారు.

## దసరాకు ఆరు వేల బస్సులు

మొదటి పేజీ తరువాయి...

నడుపుతారు. ప్రయాణికులు ఆన్‌లైన్ లేదా బస్సు స్టేషన్‌ల ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. ఈ ప్రత్యేక సేవలు దసరా సమయంలో అనేక మందికి ప్రయోజనకరంగా ఉంటాయి, తద్వారా వారు ఈ పండుగను సుఖంగా జరుపుకోగలుగుతారు. అయితే.. హైదరాబాద్ శివారు నుంచి దసరాకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఓఆర్‌ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరుకు సర్వీసులు అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన తెలిపారు. కరీంనగర్, నిజామాబాద్ మార్గాల్లో ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులో ఉండనున్నట్లు సజ్జనార్ వెల్లడిరచారు. ప్రయాణి కుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుం టున్నామని సజ్జనార్ పేర్కొన్నారు.

## పట్టభద్ర ఓటర్ల నమోదుకు నోటిఫికేషన్

అమరావతి సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్) ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజవర్గ పరిధిలో ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. అక్టోబరు 1 నుంచి నవంబరు 6 వరకు ఈ జిల్లాల పరిధిలో పట్టభద్రులైన ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఫాం%-%18 ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఈసీ సూచించింది. నవంబర్ 23న ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రకటించనున్నారు. డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలను స్వీకరించి, అదే నెల 30న తుది జాబితాను వెల్లడిరచనున్నారు. ఇప్పటికే ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదుకు ఈసీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

## మూసీ ప్రక్షాళన భారీ కుంభకోణం

మొదటి పేజీ తరువాయి...




తెప్పించాను. 2400 కిలోమీటర్ల గంగానది ప్రక్షాళన కోసం కేంద్రం ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ చేసింది. ఈ ప్రాజెక్టుకు పెట్టిన బడ్జెట్ రూ.40వేలకోట్లు. 2400 కిలోమీటర్ల గంగా నదికి రూ.40వేలుకోట్లు. 50 కిలోమీటర్ల మూసీ సుందరీకరణ కోసం ఈ ముఖ్యమంత్రి రూ.1.50 లక్షలకోట్ల ఖర్చు అవుతుందని సీఎం చెబుతున్నారు. దీన్ని స్కామ్ అనక ఏమనాలి. దీనివెనుక ఉన్న మతలబు ఏంటీ చెప్పాలి కదా. అనుమతులు ఇచ్చిన ఇండ్లను కూల్చడమంటే ప్రభుత్వానికి తన వ్యవస్థ మీద, తన యంత్రాంగం, పరిపాలనపై తనకే పట్టులేనితనానికి నిదర్శనం కాదా అని అడుగుతున్నానన్నారు. మున్సిపల్ మంత్రిగా నేను ఎనిమిదేళ్లు పని చేశాను. కూల్చాల్సి వస్తే. మొదట కూల్చాల్సింది హైడ్రా కమిషనర్ ఆఫీస్‌ను. కమిషనర్ ఎక్కడ కుసున్నడో.. బుద్ధ భవన్ నాలామీదున్న ఉన్నది. దాంట్లోనే ఎలక్షన్ కమిషనర్ ఉన్నడు. హైడ్రా కమిషనర్ ఉన్నరు. అందులో ఉమెన్స్ కమిషన్ ఉన్నది. మొదట ఆ భవనం కూల్చాలి. రెండోది ఏ జీహెచ్‌ఎంసీ పర్మిషన్‌లు ఇస్తదో ఆ జీహెచ్‌ఎంసీ కార్యాలయాన్ని కూల్చాలి. జీహెచ్‌ఎంసీ ఆఫీస్ కూడా నాలాపైనే ఉన్నది. మరి ఇతరులకు సుద్దులు చెప్పే ముందు ఇక్కడి నుంచే మొదలిపెట్టాలి. నాకు తెలిసి సీఎంకి అవకాశం ఇస్తే కొత్తగా కట్టుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం కూలుస్తడు. ఆయనో లక్ష్యం పెట్టుకున్నడు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా పెట్టుకున్నడు. సెక్రటేరియట్ చూడంగనే అందరికీ కేసీఆర్ గుర్తుకు వస్తడు. మొన్న గణపతి బొప్ప మోరియా అనుకుంటా వెళ్లారు. అక్కడికి రాంగనే కేసీఆర్ గుర్తుకు వచ్చిండు. కేసీఆర్ పాటలు పెట్టంగనే ముఖ్యమంత్రికి ఇరిటేషన్ వస్తున్నది. మూసీ బాధితుల ఆక్రందనలు చేస్తున్నా ఇబ్బంది పడుతుంటే, నిన్న మొన్నటి వరకు డైలాగ్‌లు కొట్టిన మీ అధినాయకులు ఎక్కడా మీ రాహుల్ గాంధీ యేడీ మీ ప్రియాంక గాంధీ ఎక్కడ అని ప్రశ్నించారు. కాళేశ్వరం అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీస్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. ఒక పంటకు 40లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టు. పరిశ్రమలకు 10శాతం నీళ్లు వస్తాయి. హైదరాబాద్ మహానగరంతో పాటు వేలాది గ్రామాలకు తాగునీరు ఇచ్చే ప్రాజెక్టు. హైదరాబాద్ నెత్తిమీద శాశ్వతంగా ఒక కుండపెట్టినట్టే కరువు తీర్చే కల్పతురువు కాళేశ్వరం. కాళేశ్వరం కట్టం తర్వాత వరిసాగులో భారతదేశంలో తెలంగాణ టాప్. ఇది కాళేశ్వరం పుణ్యం కాదా? రూ.లక్షకోట్ల పెట్టుబడితో ఏం జరిగిందంటే, తెలంగాణ వరిసాగులో టాప్‌గా నిలిచింది' అన్నారు. కాళేశ్వరంతో తాగునీటి సమస్య పోయింది. హైదరాబాద్‌కు తాగునీటి సమస్య రానే రాదు. ఇప్పటికే మూసీ కింద ఉన్న ఆయకట్టు కాకుండా కొత్తగా ఏమన్న వస్తుందా మూసీ ప్రాజెక్టులో రిజర్వాయర్ ఉన్నదా పంప్ హౌస్ ఉన్నదా అండర్‌గ్రౌండ్ టన్నెల్ ఉన్నదా ఏం లేకున్నా రూ.1.50లక్షలకోట్లంటే స్కామ్ కాదా అని తెలిపారు. థేమ్స్ నదికి కూడా ఖర్చుపెట్టింది దాదాపు రూ.40వేలకోట్లు. వీటన్నింటికంటే అద్భుతాన్ని ఆవిష్కరిస్తా నంటే రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ ఎంత రాష్ట్ర ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఎంత ఎవరి కోసం మూసీ ప్రాజెక్టు చేపడుతున్నవ్ చెప్పాలి. ఇంత వరకు రైతుబంధు దిక్కులేదు. కొత్త హామీలు కాదు, ఇచ్చిన హామీలు ఏమాయ్యాయంటూ.. పెన్షన్లు ఎగ్గొట్టావంటే చెప్పేటోడు లేడు' కేటీఆర్ మండిపడ్డారు.వంద రోజుల్లో చేస్తామన్న పనులను 300 రోజులు దాటినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. వంద రోజుల్లోనే హామీలన్నీ నెరవేరుస్తామని పత్రికల్లో ప్రకటనలు సైతం ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయలేదన్నారు. మూసీ పరివాహక ప్రజల పట్ల సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తోన్న తీరు సరైంది కాదు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇళ్లకు పట్టాలు వచ్చాయని పలువురు ప్రజలు చెప్తున్నారు. రిజిస్ట్రేషన్ చేసినప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడెందుకు చెప్తున్నారని పేదలు అడుగుతున్నారు. గతంలో 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ చెరువులకు హద్దులు ఎందుకు గుర్తించలేదన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని అన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు కానీ కూల్చుతామని ఎన్నికల ముందు చెప్పారా? సాగరహారం లాంటి ఉద్యమాలు మళ్లీ రావాల్సిన అవసరం ఉంది. ప్రజలు తిరగబడితే మంత్రులు ఊళ్లల్లో కూడా తిరగలేరు. పేద ప్రజల ఇళ్లను ఇలా కూల్చేస్తూ ఉంటే మేం చూస్తూ ఊరుకోం. ఇకపై బుల్డోజర్లకు భారాస నేతలు అడ్డుగా ఉంటారని కేటీఆర్ హెచ్చరించారు.

## నేడు మెట్ల మార్గంలో తిరుమలకు పవన్

మొదటి పేజీ తరువాయి...

వెంగమాంబ అన్నదాన సత్రానికి చేరుకుని భక్తులకు అందించే అన్న ప్రసాదాలను పరిశీలిస్తారు. క్యూలైన్లను పరిశీలించనున్నారు. అనంతరం టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. బుధవారం రాత్రి కూడా కొండపైనే బస చేస్తారు. ఆయన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష గురువారానికి పూర్తవుతుంది. దీక్ష విరమణ అనంతరం గురువారం సాయంత్రం 4 గంటలకు కొండ కిందకు చేరుకుంటారు. తిరుపతి నగరంలో ఏర్పాటు చేసిన వారాహి సభలో పాల్గొంటారు. అనంతరం విజయవాడకు తిరుగు ప్రయాణమవుతారు. కాగా ఏడుకొండలవాడు కొలువైన క్షేత్రం తిరుమలలో ఎంతో పవిత్రంగా భావించే లడ్డూలో అపవిత్ర పదార్థాలు వాడారన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ అపచారానికి ప్రాయశ్చిత్తంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 22 నుంచి 11 రోజులపాటు ఆయన ప్రాయశ్చిత దీక్ష చేపట్టారు. గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపట్టారు. దీక్ష విరమణ కోసం తిరుమల కొండకు వెళ్లనున్న పవన్ స్వామివారిని దర్శించుకుని దీక్షను విరమించనున్నారు.'ఏడుకొండలవాడాక్షమించు. అమృతతుల్యంగా. పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదం గత పాలకులు వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైంది. జంతు అవశేషాలతో మాలిన్యమైంది. విశృంఖల మనస్కులే ఇటువంటి పాపానికి ఒడిగట్టగలరు. ఈ పాపాన్ని ఆదిలోనే పసిగట్టలేకపోవడం హైందవ జాతికే కళంకం. లడ్డూ ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం నా మనసు వికలమైంది. అపరాధ భావానికి గురైంది. ప్రజాక్షేమాన్ని కాంక్షించి పోరాటంలో ఉన్న నాకు ఇటువంటి క్లేశం ఆదిలోనే నా దృష్టికి రాకపోవడం బాధించింది. కలియుగ దైవమైన బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందే. అందులో భాగంగా నేను ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని సంకల్పించా' అంటూ దీక్ష చేపట్టే ముందు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## హద్దులు మీరి ప్రవర్తిస్తున్న హైడ్రా

మొదటి పేజీ తరువాయి...



కోర్టు వ్యాఖ్యానించింది. అమీన్ పురాలో కోర్టు స్టే ఉన్న భవనాన్ని కూల్చేసినందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో పాటు తహశీల్దార్ ను వర్చ్యువల్ గా కోర్టు విచారణకు హాజరు కావాలన్న హై కోర్టు ఆదేశాల మేరకు సోమవారం కోర్టు ముందు హజరయ్యారు. అమీన్ పూర్ లో ఓ భవనానికి నోటీసులు జారీ చేసిన 48 గంటల సమయమిచ్చి 40 గంటల్లో ఎలా కూలుస్తారంటూ హైకోర్టు జడ్జి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కూల్చివేతలు చేయాల్సినంత హడావుడి ఎందుకు, సెలవు రోజుల్లో కూల్చివేతలు చేపట్టరాదన్న విషయం తెలవదా ఆదివారం కుటుంబ సభ్యులతో హాయిగా ఎంజాయ్ చేయాల్సింది కదా అంటూ అక్షింతలు వేశారు. ఆదివారం కూల్చివేతలపై కామన్ మ్యాన్ కి ఏమని మేసేజ్ ఇస్తున్నారంటూ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. మధ్యలో మీరు తెలుగా హీందీనా లేక ఇంకేమైనానా అంటూ ప్రశ్నించారు. చెరువులు, కుంటల్లోని ఆక్రమణల తొలగింపునకు హైడ్రా ఏర్పాటు అభినందనీయమే కానీ రూల్స్ ఫాలో కావాలని సూచించారు. మండల తహశీల్దార్ హైకోర్టును కూల్చలంటే హైడ్రా మేషనరీ పంపిస్తారా అంటూ ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలు జరిగితే గ్రామ పంచాయతీ స్పందించాలని, గ్రామ పంచాయతీ చర్యలు తీసుకోవాలి, అనుమతి లేకుండా కడితే సీజ్ చెయ్యాలంటూ హడావుడిగా కూల్చివేతలు చేపట్టడం అవసరమా అంటూ మండిపడింది. అసలు చెరువులకు ఎఫ్ టీఎల్ ఎలా ఫిక్స్ చేస్తారో మీకు తెలుసా, కుంట అంటే ఎమిటో మీకు తెలుసా అంటూ జడ్జి తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. నేనడిగిన ప్రశ్నకు మాత్రమే సమాధానం చెప్పండి, జంప్ చేయకండి, అమీన్ పూర్ మాత్రమే మాట్లాడండి, కావూరి హిల్స్ గురించి నేను అడగలేదంటూ జడ్జి లక్ష్మణ్ హైడ్రా కమిషనర్ కు చురకలు పెట్టారు. ఏదో రాజకీయాల కోసం హడావుడి చేస్తే, ప్రజల్లో మీరు నమ్మకాన్ని కొల్పోతారని ఘాటుగా హెచ్చరించారు. కేవలం కూల్చివేతలకే పరిమితమైన మీకు ఇంకా చాలా డ్యూటీలున్నాయి కదా, ఈవీడీఎం, డిజాస్టర్ మేనేజ్ మెంట్ వంటివి పక్కన బెట్టి హడావుడి కూల్చివేతలకే పరిమితమయ్యారంటూ అక్షింతలు వేశారు. మీరు నగరంలో ఎక్కడుంటారు, అన్న కోర్టు ప్రశ్నకు హైడ్రా కమిషనర్ మియాపూర్ అంటూ సమాధానమిచ్చారు. అక్కడి నుంచి కోర్టు ముందు హాజరయ్యేందుకు వచ్చిన మీరుఎంత ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొని ఉం టారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించే పని మీది కాదా అంటూ ప్రశ్నించటంతో ఆ పని కూడా మాదేనంటూ విచారణ ఎదుర్కొంటున్న హైడ్రా కమిషనర్ సమాధానమిచ్చారు. కూల్చివేతలకు సంబంధించి వీడియోలు ఫైల్ చెయ్యలని, తహసీల్దార్, హైడ్రా కౌంటర్ దాఖలు చేయాలని జడ్జి ఆదేశించారు. రాత్రికి రాత్రే కూల్చివేతలు సరికాదని కోర్టు స్పష్టం చేసింది. ఉన్నదాన్ని కాపాడుకోవడానికే హైడ్రా దృష్టి పెట్టిందని కమిషనర్ రంగనాథ్ సమాధానమివ్వగా, చెరువులపై ఫైనల్ నోటిఫికేషన్ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. చెరువుల పరిరక్షణ అంటూ హైడ్రా వాదనలు చేయగా, ఆ వాదనలకు ఏకీభవించని న్యాయస్థానం కూల్చివేతలకు హడావుడి చేస్తున్న మీ అందర్నీ చంచల్‌గూడ, చర్లపల్లి జైలుకు పంపితే అర్థమవుతుందంటూ చురకలు పెట్టింది. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, కుంటలకు సంబంధించి కోర్టు అడిగిన టెక్నికల్ ప్రశ్నలకు హైడ్రా కమిషనర్, తహశీల్దార్‌లు నీళ్లు నమిలారు.



## కోర్టుల్లో ఎన్నాళ్లు కొట్లాడినా లాయర్లకే లాభం

### విడాకులు తీసుకుని ఉద్యోగం చేయండి

#### విద్యావంతురాలైన ఓ మహిళకు సీజేఐ సూచన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 30(నిఘా న్యూస్) వైవాహిక బంధంలో వివాదాలకు సంబంధించిన ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంలో సుదీర్ఘ న్యాయపోరాటం వల్ల అది న్యాయవాదులకే ప్రయోజనంగా మారుతుందని అన్నారు. అందువల్ల పరస్పర సమ్మతితో విడాకులకు అంగీకరించాలని ఆ దంపతులకు సూచించారు. తమ జంట మధ్య వివాదానికి సంబంధించిన కేసును మరో కోర్టుకు బదిలీ చేయాలంటూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈసందర్భంగా సదరు మహిళ విద్యార్హతలను చీఫ్ జస్టిస్ అడిగారు. తాను ఎంటెక్ పూర్తిచేసి, అమెరికా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందినట్లు ఆమె సమాధాన మిచ్చారు. అయితే, ప్రస్తుతానికి తానేమీ ఉద్యోగం చేయట్లేదని పేర్కొన్నారు. దీనికి సీజేఐ జస్టిస్ డి.వై చంద్రచూడ్ స్పందిస్తూ.. మీరు విద్యావంతులు. ముందు మంచి ఉద్యోగం సంపాదించండి. ఈ కేసులో మీరు 10 ఏళ్లయినా న్యాయపోరాటం చేయగలరేమో..! కానీ దానివల్ల కేవలం న్యాయవాదులకే ప్రయోజనం కలుగుతుంది. మీరెందుకు పరస్పర సమ్మతితో విడాకులు తీసుకునేందుకు అంగీకరించ కూడదు మీరు అందుకు అంగీకరిస్తే కేసును మూసేస్తాం. మీరు వైవాహిక బంధాన్ని తిరిగి కొనసాగించే పరిస్థితుల్లో లేరని స్పష్టమవుతోంది. మీరు నిరక్షరాస్యులైతే కేసు వేరేగా ఉండొచ్చు. కానీ మీరు చదువుకున్నవారు.. ఉద్యోగం సంపాదించగలరు అని ఆ మహిళకు సూచించారు.

## ఉచిత ఇసుకకు కట్టుబడి ఉన్నాం

విజయవాడ సెప్టెంబర్ 30(నిఘా న్యూస్): అక్టోబర్ 15 నుంచి పూర్తి స్థాయిలో ఇసుక అందుబాటులో ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడిరచారు. ఉచిత ఇసుక విధానానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వైకాపా అధినేత జగన్ నిర్వాకంతోనే ఇసుక తవ్వకాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. పేదలందరికీ ఉచితంగా ఇసుక అందించి తీరతామని, త్వరలోనే ఇసుక సమస్యలు పరిష్కారమవుతాయని మంత్రి తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో జరిగిన అరాచకాల్లో దెబ్బతిన్న వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నా మన్నారు. జగన్ ఇసుకను ఆదాయ వనరుగా భావిస్తే, తాము మాత్రం ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. వర్షాకాలంలో వరదల దృష్ట్యా ఇసుక తవ్వకూడదనే ఎన్జీటీ ఆదేశాల మేరకు రీచుల్ని నిలిపివేశామన్నారు. అక్టోబర్ 15 నుంచి ఇసుక రీచుల్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. బోట్ మెన్ సొసైటీలు, పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలను కూడా చేపడతామన్నారు. దూర ప్రాంతాలకు రవాణా ఛార్జీలు అధికం అవుతున్నాయనే సమస్యనూ పరిష్కరిస్తామన్నారు.

## కేసుల దర్యాప్తుపై చంద్రబాబు సమీక్ష

మొదటి పేజీ తరువాయి...

కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇక, మద్యం, గనులు, ఫైబర్ నెట్, భూ కబ్జాలు, మదనపల్లె ఫైల్స్ వంటి వాటిల్లో దర్యాప్తు పురోగతిపై చర్చించిన సీఎం చంద్రబాబు. ఇప్పటికే ఏపీఎండీసీ మాజీ ఎండీ వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేశామని సీఐడీ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఏపీ బెవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి అవినీతి వ్యవహారంపై విచారణపై సమీక్షలో ప్రస్తావించారు.. మదనపల్లెలో తగులబడిన ఫైళ్ల ఘటన దర్యాప్తు ఎంత వరకు వచ్చిందని ప్రశ్నించారు. దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## కేటీఆర్.. బట్టలూడ దీసి పరిగెట్టిస్తా

మొదటి పేజీ తరువాయి...

అక్కా క్షమించు కాళ్లు మొక్కుతా అని రఘునందన్ అన్నాడని ప్రస్తావించారు. సిగ్గు లజ్జ ఉంటే బట్టలు లేకుండా తిరుగాలంటూ రఘునందన్‌ను విమర్శించారు. ఏదో ఒకరోజు ప్రజలు తిరగబడతారు. చేనేత కార్మికుల ఓట్లతో గెలిచి పద్మశాలి బిడ్డను ఇంత అవమానపరుస్తారా?. మానసిక వేదన కలిగించి కుటుంబాల్లో ఇబ్బంది పెడుతారా. నాకు మంత్రి పదవి ఇవ్వాల్సి వస్తుందనే కేసీఆర్ మహిళకు మంత్రిపదవి ఇవ్వలేదు. రెండవసారి అధికారంలోకి వచ్చాక బీఆర్‌ఎస్‌లో భారీ మార్పులు వచ్చాయి. బీఆర్‌ఎస్ నాయకులు డబ్బు మదం ఎక్కి పిచ్చిగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు ట్రోల్ చేస్తున్న ఫొటోల్లో తప్పు ఏముందో కేసీఆర్ భార్య శోభమ్మ చెప్పాలని మంత్రి కొండ సురేఖ అన్నారు. ఉన్నత వర్గం అనే బలుపు బీఆర్‌ఎస్‌కు ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన మహిళలపై ఇలాంటి ట్రోలింగ్ చేస్తున్నారు. పనులు కావాలంటే నా దగ్గరికి రండి అని గత పాలకులు ఇబ్బంది పెట్టారు. హరీష్ డీపీ పెట్టుకొని ట్రోల్ చేస్తున్నారు. కేటీఆర్ హరీశ్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి. డిస్కో డాన్సులు నేర్పిందే మీ చెల్లి. అమెరికా సంస్కృతి తెచ్చి బతుకమ్మకు అంటించింది మీ చెల్లి. బతుకమ్మ సహజత్వాన్ని చెదగొట్టిందే మీ చెల్లి అంటూ మంత్రి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

## బతుకమ్మ సంబరాలకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ స్ఫూర్తి ఉమెన్స్ కమిటీ వారు బతుకమ్మ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఉమెన్స్ కమిటీ మహిళలు పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు

## స్వచ్ఛతా హీ సేవలో భాగస్వాములు అవ్వాలి

### అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కిశోర్




**ఏటూరు నాగారం, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా వారోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అశోక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కాగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వావిలాల కిషోర్ కుమార్ మాట్లడుతూ ప్రజలు, యువత భాగస్వామ్యం చేసుకొని శుభ్రత పచ్చదనం కోసం కృషి చేయాలని, అంతేకాకుండా గ్రామాలలో చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, కాళీగా ఉన్న ప్రదేశాల భూములలో మొక్కలు నాటడం నిర్వహించాలని, తడి-పొడి చెత్తపై మండలం, గ్రామాల వారిగా అధికార సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించడంలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని కిషోర్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అశోక్, లెక్చరర్లు మామిడి శంకర్, బిక్షపతి, కళాశాల సిబ్బంది, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొని విజయంతం చేశారు.

## మంత్రి దామోదరను సన్మానించిన బర్రె జహంగీర్

### జిల్లా మెడికల్ కళాశాల అనుమతి కోసం కృషి చేసిన మంత్రి రాజనర్సింహ



**భువనగిరి, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. సోమవారం హైదరాబాద్ లోని మంత్రి దామోదర రాజనర్సింహ నివాసంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా మెడికల్ కళాశాల మంజూరైన ఎన్ఎంసి అనుమతులు రాకపోవడంతో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చోరవ తీసుకుని జిల్లా మెడికల్ కళాశాలకు ఎన్ఎంసి అనుమతులు ఇప్పించి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు మెడికల్ కళాశాల అందుబాటులోకి తీసుకువచ్చారని అందుకు జిల్లా ప్రజల తరపున మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి అడుగులు వేస్తున్న ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అమెరికా నుండి.. వచ్చిన కెఎల్ఆర్ కు ఘన స్వాగతం



**పహాడీషరీఫ్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** అమెరికా టూర్ ముగించుకుని తుక్కుగూడ కార్యాలయానికి వచ్చిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం సమస్యలను కేఎల్ఆర్ దృష్టికి తెచ్చేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. సమస్యలపై వెంటనే స్పందించిన కేఎల్ఆర్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, బొక్క జంగారెడ్డి, కప్పాటి పాండురంగారెడ్డి, జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజానగరంలో ప్రాయశ్చిత్త దీక్షలు, హెూమాలు

### శోభయాత్రగా బయలుదేరి సుదర్శన హెూమం చేపట్టిన ఎమ్మెల్యే బత్తుల



**కోరుకొండ, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య పాదాలతో వెలువడినటువంటి పవిత్ర ప్రసాదం తిరుపతి లడ్డు అని అటువంటి ప్రసాదాన్ని కల్తీ చేసిన ఘనత గత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ఆ దేవదేవుడి ఆశీస్సులు, దీవెనలు పరిపూర్ణంగా తమపై ఉంటాయని నమ్మి భక్తులంతా శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని స్వీకరిస్తారన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగాను, ప్రపంచవ్యాప్తంగాను కోట్లాదిమంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని లడ్డు ప్రసాదాన్ని స్వీకరిస్తారని, అలా స్వీకరించడం దైవాను గ్రహంగా భావించి ఏడేడు జన్మల పాపాలు పోతాయని హిందువులు భావిస్తారన్నారు. అటువంటి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేయడం ద్వారా హిందువుల అందరి మనోభావాలను గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దారుణంగా గాయపరిచిందని విమర్శించారు. జంతు అవశేషాలతో, భయంకరమైన రసాయనాలతో కూడిన లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేయడం అంటే దేవతలను అపవిత్రం చేయడమేనని, హిందూ మతాన్ని దారుణంగా కించపరచడమేనని ధర్మశాస్త్రాలు, పీఠాధిపతులు ఘోషిస్తున్నారని ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని విచారణకు ఆదేశించిందని తెలిపారు. తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడేందుకు, అక్కడ పరిస్థితులను పూర్తిగా ప్రక్షాళన చేయడానికి వెంటనే రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. జంతు కళేబరాల నుంచి తీసిన రసాయనాల ద్వారా తయారు చేసిన నెయ్యి సరఫరాను, వినియోగాన్ని వెంటనే నిర్మూలన చేసి, నాణ్యమైన నెయ్యి ఇతర పదార్థాలను మాత్రమే వాడేలా కూటమి ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలతో ముందుకు సాగుతుందన్నారు. ఇదిలా ఉండగా ఆ శ్రీవారి లడ్డు ప్రసాదం విషయంలో జరిగిన అపచారానికి నిరసనగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షలో తాము కూడా భాగస్వాములు కావడంలో భాగంగా రాజానగరం నియోజకవర్గంలో ప్రాయశ్చిత్త దీక్షలు చేపట్టామన్నారు. దీనిలో భాగంగా నేడు పురాతనమైన ఆలయంగా ప్రసిద్ధిగాంచిన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో ప్రాయశ్చిత్త దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. దీనిలో భాగంగా ఉదయం కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రగా బయలుదేరి దేవాలయం మెట్లన్నీ శుభ్రం చేసి కొండ మీద ఉన్నటువంటి లక్ష్మీనరసింహస్వామి వారికి చేరుకుని అక్కడ స్వామివారికి అలంకరణలు, అర్చనలు చేపట్టామని ఎమ్మెల్యే బలరామకృష్ణ వెల్లడించారు. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా హిందూ మతాన్ని గౌరవిద్దామని, అలాగే ఇతర మతాలను ప్రేమిద్దామని ఎమ్మెల్యే బలరామకృష్ణ పిలుపునిచ్చారు. ఎంతో పవిత్రమైన తిరుపతి లడ్డూలను కల్తీ చేయడమే కాకుండా ఆ లడ్డూలను అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ట కార్యక్రమానికి పంపించి లక్ష మంది భక్తులకు పంచడం దారుణమైన విషయమని మండిపడ్డారు. ఇటువంటి దారుణమైన పనులకు తెగబడిన గత వైసిపి ప్రభుత్వం చేసిన పాపానికి పరిహారంగానే ప్రాయశ్చిత్త దీక్షలు చేపట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు భారీగా పాల్గొన్నారు.

# కౌన్సిలర్లను అవమానించడం సిగ్గుచేటు

### మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్




**తూప్రాన్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశానికి సోమవారం ఐదు నిమిషాల వ్యవధిలో హాజరు అయ్యామని, మా రాకను సీసీ కెమెరాల్లో గమనించిన మున్సిపల్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్ లు మున్సిపల్ కమిషనర్, మేము హాల్లోకి రాగానే బయటకు వెళ్లిపోయారు. వారు అవలంబించిన ఈ తీరును మేము దేశ చరిత్రలో ఎక్కడ చూడలేదని ఇది రాజ్యాంగ విరుద్ధమని ఈ చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రతిపక్షంలో ఉన్న కౌన్సిలర్ లకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా అని మీడియా సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ వెల్లడించారు. అంతేకాకుండా తూప్రాన్ మున్సిపల్ లోని ప్రజలచేత ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులమే తప్ప దోషులను కామని కౌన్సిల్ సమావేశంలో రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం మా వార్డుల పక్షాన నిలబడి ప్రజల మనోభావాలను ఈ సమావేశంలో చెప్పే హక్కు మాకు ఉందని ఇది మీకు తెలియక పోవడం సిగ్గుచేటని వారు అభివర్ణించారు. మీరు అవలంబించిన ఈ తీరును చీకటి రోజుగా పరిగణిస్తున్నామని పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో భువన్ యాప్ పేరిట మీరు పెంచిన పన్నులను తక్షణమే దించివేయాలని ప్రజలపై పన్ను అనే పెనుభారాన్ని మోపి వారి మనోభావాలను దెబ్బతీయవొద్దన్నారు. పెంచిన పన్నులను తక్షణమే తగ్గించక పోతే రాబోయే ఎన్నికల్లో మున్సిపల్ ప్రజలే మీకు తగిన గుణపాఠం చెప్తారని వారు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బైరం ఉమ, బొంది అరుణ గౌడ్, తలారి పద్మ లావణ్య ఉన్నారు.



పితృ పక్షాలను పురస్కరించుకుని శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి, పురోహితులకు స్వయంపాకం, పారిశుధ్య కార్మికులకు అల్పాహారాన్ని అందించడం జరిగింది. ప్రతి సంవత్సరం మహాలయ పక్షాల్లో తమ సంస్థ ద్వారా అన్నదానం, పురోహితులకు స్వయంపాకం ఇస్తుంటామని, స్వర్గస్థులైన పితృదేవతల ఆశీస్సులు తమపై ఉండాలని ఆకాంక్షిస్తుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ,రమణ తదితరులు పాల్గొన్నారు.

*-విద్యానగర్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):*

## పాకాల ఎంపీడీవోకు పదవీ విరమణ సన్మానం

### పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి




**చంద్రగిరి, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** పాకాల మండలం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పి.ఎం ఆర్ ప్రభాకర్, ఎ.ఓ సి.కరుణాకర్ రెడ్డిలకు సోమవారం పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా వారిని పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, వివిధ శాఖల అధికారులు,ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది,సచివాలయ అధికారులు, సిబ్బంది కలిసి సన్మానించారు. అదేవిధంగా మాజీ జాయింట్ కలెక్టర్ చంద్రమౌళి, మాజీ రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ నంగా పద్మజా రెడ్డి వీరిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారిగా కాకుండా సిబ్బందితో కుటుంబ సభ్యుల లాగా మెలిగి పనిచేయించే వారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి,కె.వడ్డేపల్లి సర్పంచ్ వరలక్ష్మి,ఈఓపిఆర్డి మాలతి,ఎంపీడీఓ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు.. ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### టియుడబ్ల్యూజే హెచ్-143

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ తెలంగాణలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలను కేటాయించే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ కోరారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంతో పాటు ఇతర జిల్లాల గ్రామీణ విలేకరుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ స్పందించి విధాన పరమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రి రాష్ట్రంలోని యూనియన్ నేతలతో సంప్రదింపులు జరిపి ఒక రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకుని ముందుకు సాగితే బాగుంటుందని అ దిశగా చర్యలు మొదలు పెట్టాలని కోరారు. ఇళ్ల స్థలాల విషయంలో స్వప్రయోజనాల కోసం కొందరు గందరగోళాన్ని సృష్టించి జర్నలిస్టులను అయోమయానికి గురి చేస్తున్నారని ప్రభుత్వమే దీని విషయంలో స్పష్టత ఇచ్చినట్లయితే బాగుంటుందని విషయాన్ని సూచించారు. ఈ మధ్యకాలంలో జర్నలిస్టులపై పలుచోట్ల దాడులు జరుగుతున్నాయని వాటిని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని అటాక్స్ కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జర్నలిస్టులకు దుండిగల్ లోనే ఇళ్ల స్థలాలను కేటాయించే దిశగా ప్రభుత్వంపై తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఒత్తిడి తీసుకొస్తుందని ఈ సందర్భంగా ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నిధులతో సూరారంలోని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి జర్నలిస్టులకు అందుబాటులో తీసుకువస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. కుత్బుల్లాపూర్ నియోజక టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు సుధీర్ మంకాల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా నాయకులు కొలిపాక వెంకట్ సుగ్రీవుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివాజీ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ నర్సింలు, పత్తి మాధవ్ శ్రీగిరి శ్రీనివాస్ ఎర్రోళ్ల బాబు సురేష్ గౌడ్ శోభన్ కళ్యాణ్ బాన్సాడ వెంకటేష్ జుట్టు సాయి అనంత రావు క్రిష్ణ పంతులు రవీందర్ రెడ్డి రాజిరెడ్డి గణేష్ రెడ్డి ఉదయ్ రాజేశ్వర్ నీరుడి శివ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రాణం ఉన్నంతవరకు బిఆర్ఎస్ లోనే ఉంటాను



**నారాయణపేట, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని పెద్ద పోర్ల గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు మాలే బాలప్ప విలేఖర్లతో మాట్లాడుతూ నేను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీ పెట్టినప్పటి నుంచి పార్టీలోని ఉన్నాను బ్రతికి ఉన్నన్ని రోజులు పార్టీలోని ఉంటాను కొందరు జూట మాటలు పార్టీ మారుతున్నారని అబద్ధాలు చెపుతున్నారు నా ఊపిరి ఉన్నంత కాలం బి ఆర్ ఎస్ పార్టీలోనే ఉంటాను మళ్లీ నాలుగేళ్ల తర్వాత తెలంగాణలో బరాబర్ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో రావడం ఖాయమని బాలప్ప తెలియజేశారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితోనే అన్నా క్యాంటీన్‌లు

### కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. రెండు సంవత్సరాలుగా జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద దాతల సహకారంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ఈ సోమవారం సింగపూర్ కందుల శివప్రసాద్ కృష్ణ క్రాంతి దంపతుల ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్న క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అన్నదానం చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడని ఆయన స్ఫూర్తితో దేశ విదేశాల నుండి కూడా ఈ అన్న క్యాంటీన్ కు సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సింగపూర్ వాస్తవ్యులు కందుల శివప్రసాద్ కృష్ణ కాంతి దంపతులు ఆర్థిక సహాయంతో ఈ అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, అడబాల వెంకటేశ్వరరావు, పార్థసారథి, మూర్తి, రామారావు, దేవరపల్లి మూర్తి, యల్లమిల్లి సీఎం, దాపర్తి సీతారామయ్య, వెలిశెట్టి శ్రీను, దేగల సత్తిబాబు, అడబాల పెదబాబు, నండ్ల చిరంజీవి సందకశంకర్ తదితరులు పాల్గొన్నారు.


## పేద కుటుంబానికి సుప్ర ఫౌండేషన్ సాయం



**హబ్సిగూడ, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** సుప్ర ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ రంజిత్ సింగ్ ఆధ్వర్యంలో హబ్సిగూడ ఓయూ క్యాంపస్ లో కష్టాల్లో ఉన్న ఓ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ సింగ్ మాట్లాడుతూ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గడ్డం సాయి కిరణ్ అడుగుజాడల్లో నడుస్తూ అనేక కార్యక్రమాలు చేస్తున్నామని, శ్రీ సాయినాథ్, ఆయన తల్లి లీలావతి ద్వారా ఎంతో మంది పిల్లలకు చదువు, ఆర్థిక సహాయం అవసరమని తెలుసుకున్న మా సంస్థ బృందం వారికి అండగా నిలిచింది. కుటుంబంలో ఒకరికి సహాయం చేసింది. పేద కుటుంబాల పిల్లలు చదువుకు దూరం కావద్దని ఉద్దేశంతో వారికి ఆర్థిక సాయం చేస్తూ అండగా నిలబడుతున్నట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబంలో ప్రతి ఒక్కరు విద్య అభ్యసించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుప్ర యూత్ వింగ్స్ అధ్యక్షుడు సునీల్ కుమార్, అశోక్ సింగ్, సుధీర్, అంబటి ప్రభాకర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను పూర్తి చేయండి

### గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే




**ఉప్పల్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** జి హెచ్ ఎం సి కార్యాలయంలో కమిషనర్ అమ్రపాలిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన అన్ని డివిజన్లలో సీసీ రోడ్డు, జిమ్, కమ్యూనిటీ హాల్ , స్మశాన వాటిక, వివిధ సమస్యల గురించి చర్చించారు. వెంటనే కమిషనర్ అమ్రపాలి పెండింగ్ లో వున్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పది డివిజన్లో పెండింగ్ లో ఉన్న పనుల గురించి కమిషనర్ తో చర్చించాలని సానుకూలంగా స్పందించారని చెప్పారు. పెండింగ్ లో ఉన్న ఆయా శాఖ అధికారులకు వెంటనే ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బన్నాల గీత, ప్రభుదాస్, దేవేందర్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, ప్రవీణ్ ముదిరాజ్, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి నుండే సేవా గుణం నేర్పించాలి

### యూరో కిడ్స్ విద్యార్థుల మానవత్వం
### హాజరైన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి




**బోడుప్పల్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ పరిధిలో యూరో కిడ్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ దీపం గోయల్ ఆధ్వర్యంలో దాన ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ పలు అనాధాశ్రమాలకు పుస్తకాలు, సరుకులు మొదలైనవి దానం చేయడమే ముఖ్య ఉద్దేశంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొన్నారు. లాలన అనాధాశ్రమం విద్యార్థులకు నిత్యవసర సామాగ్రి, పుస్తకాలు తదితర వస్తువులను అనాధ ఆశ్రమ విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండి ఇతరులకు సహాయం చేయడాన్ని నేర్పిస్తూ, ఉన్నత విలువలను పెంపొందిస్తున్నందుకు యూరో కిడ్స్ యాజమాన్యాన్ని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూరోకిడ్స్ స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, లాలన ఆర్గనైజేషన్ అనాధాశ్రమం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన వారికి సిపి సన్మానం



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో సీసీఎస్ విభాగంలో సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఏ బధ్యాను సీపీ సుధీర్ బాబు తన కార్యాలయంలో ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అనేక సంవత్సరాలు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్, ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో పి.ఇందిర, డీసీపీ అడ్మిన్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రా రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ లో సద్దుల బతుకమ్మ సంబరాలు



**మోత్కూరు, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో సోమవారం ముందస్తు సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు, టీచర్లు సాంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రేపటి భవిష్యత్ తరానికి మన రాష్ట్ర బతుకమ్మ ప్రాముఖ్యత తెలియజేయాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మన పండుగలు మత సామరస్యానికి ప్రతీక అని, బతుకమ్మను మన చుట్టుపక్కల దొరికే పూలతో అలంకరిస్తామని తెలిపారు. సంస్కృతి, సాంప్రదాయాల విశిష్టతను పిల్లలకు తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపల్ పిల్లల ఆనందం, సంతోషం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా ప్రజావాణికి 63 ఫిర్యాదులు





**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి 63 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన దరకాస్తు దారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా రెవిన్యూ అధికారి జె ఎల్ బి హరిప్రియకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆయన ఈ సందర్భంగా సూచించారు.

# కాంట్రాక్ట్,ఆప్కాస్ కార్మికులకు.. కనీస వేతనం 26 వేలు చెల్లించాలి

### సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు
### సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు డిమాండ్




**శ్రీకాకుళం, సెప్టెంబరు 30 (నిఘా న్యూస్):** కాంట్రాక్టు,ఆప్కాస్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు డిమాండ్ చేసారు.కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, పార్ట్ టైమ్ మొదలగు పేర్లతో ఉన్న పర్మినేంటతర కాంట్రాక్టు ఉద్యోగ,కార్మికులను రెగ్యులర్ చేయాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికుల హక్కులు సాధనకు సెప్టెంబర్ 30వ తేదీన 'డిమాండ్స్ డే' జరపాలని సిఐటియు అఖిల భారత పిలుపుమేరకు సోమవారం శ్రీకాకుళం కలక్టర్ కార్యాలయం వద్ద సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి కనీస వేతనాలు ఇవ్వడం లేదని, కాంట్రాక్టరు చెల్లించాల్సిన పిఎఫ్ వాటాను కార్మికుల వేతనాలు నుండే మినహాయిస్తున్నారని విమర్శించారు. విపరీతంగా పని భారం పెంచారని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఎపిఎస్ ఆర్టీసీ హైర్ బస్ డ్రైవర్లకు డిఎం, డిపిటిఓ వేధింపులకు గురి చేస్తున్నారని, ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అన్నారు. ఆమదాలవలస, రాగోలు ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, పరిశోధన స్థానంలో పనిచేస్తున్న కార్మికులు ఎండనక, వాననక పని చేస్తున్నా రోజుకు రూ.300 లకు మించి వేతనం ఇవ్వడం లేదని, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ అమలు చేయడం లేదని అన్నారు. ఎపిబిఎస్ఎల్ హమాలీలకు ఎగుమతి కూలీ రేట్లు రూ.9 లకు పెంచాలని డిమాండ్ చేసారు.కాంట్రాక్టు ఉద్యోగ, కార్మికులకు రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలు వరకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. కాంట్రాక్టు, అవుట్ సోర్స్ ఉద్యోగ కార్మికులంటే ఎక్కువ కష్టం చేసి తక్కువ జీతం పొందే వారని కష్టపడి పనిచేసినా అతి తక్కువ జీతం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఆప్కాస్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 2008 నుండి అమలైన మినిమం టైం స్కేల్కు తిలోదకాలు ఇస్తూ గతంలోనే తెలుగుదేశం ప్రభుత్వం జిఓ 151 విడుదల చేసిందని విమర్శించారు. ధర్నా అనంతరం మీ కోసంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, మున్సిపల్ యూనియన్ నాయకులు ఎన్.బలరాం, శంకర్, రిమ్స్ యూనియన్ నాయకులు కె.రవి, జి.కృష్ణవేణి, ఎ.సావిత్రి, టి.కుమారి. ఎమ్.దమయంతి, ఎన్.జి.రంగా వ్యవసాయ పరిశోధన స్థానం నాయకులు ఎ.యుగంధర్, బి.తేజేశ్వరరావు, కె.గణపతి, ఎన్.సీతాలక్ష్మి, ఎమ్.సునీత, హైర్ బస్ ఆర్టీసీ డ్రైవర్ యూనియన్ నాయకులు ఎస్.రాధాకృష్ణ, అజయ్, జి.ఎస్.రావు, ఏపీబీసీఎల్ హమాలీ సంఘం నాయకులు డి.బంగారాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్ అగర్వాల్ కంపనీ ముందు గ్రామస్తుల ఆదోళన






**మనోహరాబాద్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీతో మా బ్రతుకులు మా పిల్లల బ్రతుకుల జీవితాలు బుగ్గిపాలు అవుతున్నాయని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని రంగాయిపల్లె గ్రామస్తులు ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ ముందర చందుగౌడ్, వెంకటేష్ ఆధ్వర్యంలో రసన వ్యక్తం చేశారు. ఎమ్మెస్ అగర్వాల్ ఇండస్ట్రీస్ వలన మా గ్రామానికి ఎలాంటి లబ్ది చేకూరకపోగా దీనివలన గాలి కాలుష్యం, నీరు కాలుష్యం, వాతావరణ కాలుష్యం, ఉత్పన్న మవుతుందని విపరీతమైన శబ్దాలతో రాత్రుల్లో కునుకు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. భారీ నుండి అతిబారి శబ్దాలు రావడంతో పసిపిల్లల గుండెలు అదిరిపోయి వారి రోదనలు మిన్నంటుతున్నాయని అంతేకాకుండా ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ నుండి కలుషిత నీరు ప్రవహిస్తూ ఊరి చెరువులో కలవడంతో పశువులు, జంతువులు, సైతం చనిపోవడం జరుగుతుందని వారు వెల్లడించారు. కంపెనీ గొట్టాల ద్వారా విష పొగలు చిమ్మడంతో గాలి కాలుష్యం ఏర్పడి విచ్ఛిన్నమైందని గత కొంతకాలంగా ఈ దుర్భర వాతావరణంతో రంగాయపల్లి గ్రామంలోని ప్రజలు బ్రతకాల ఇక్కడ నుండి వెళ్లిపోవాలా అనే సందిగ్ధంలో ఉండి జీవనం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. దీనివలన గజ్జి తామర వ్యాధులు ప్రబలి, శ్వాసకోశ వ్యాధులు ప్రబలి, రోగాల బారిన పడి అసువులు బాసిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఈ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులకు రక్షణ లేదని, ప్రస్తుతం 30 టన్నులుగా ఉన్న షెడ్లు 200 టన్నుల సామర్థ్యం గల షెడ్ల నిర్మాణం చేపడుతున్నారని దీంతో విపరీతమైన శబ్దంతో పాటు వ్యాధి సమస్యలు ఏర్పడతాయని మీడియా ద్వారా సమస్యలను వ్యక్తపరుస్తూ ఈ సమస్యపై పలుమార్లు మంత్రుల దృష్టికి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన వారు ఈ కంపెనీ సందర్శించి తిరిగి వెళ్లిపోయారే తప్ప మాకు న్యాయం చేకూర్చిందే లేదన్నారు. ఇకనైనా కలెక్టర్ చొరవ చూపి మా సమస్యలపై ఒక మార్గం చూపాలని గ్రామంలోని యువకులైన చందుగౌడ్, వెంకటేష్, మహిళలతో పాటు ఉద్యోగస్తులు ఆందోళన వ్యక్తపరిచారు.

# ఆసుపత్రిలో సౌకర్యాలకు సహకారం



### మాజీ ఎంపీపీ డివివి సూర్య నారాయణ

**గోకవరం, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** గోకవరం మాజీ ఎంపీపీ డి.వి.వి.సూర్యనారాయణ జన్మదిన పురస్కరించుకొని ఆయన కుమారుడు సీతారామకృష్ణ పలుచోట్ల సెమెంట్ సోఫా సెట్ లు బహుకరించడం జరిగింది. ఇందులో భాగంగా స్థానిక ప్రాథమిక సామాన్య ఆసుపత్రి నందు సోఫా సెట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డివివి సూర్యనారాయణ మాట్లాడుతూ హాస్పిటల్ అంటే దేవాలయం లాంటిదని వైద్యో నారాయణ అన్నారని డాక్టర్లు దేవుళ్ళతో సమానమన్నారు. హాస్పటల్ సంబంధించి కనీస అవసరాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. తండ్రి పుట్టిన రోజు సందర్భంగా సీతారామకృష్ణ హాస్పిటల్ తో పాటు, గోకవరం పోలీస్ స్టేషన్ కు,తంటికొండ దేవస్థానం కు,తంటికొండ సచివాలయం వద్ద,ఘజుల్లా బాద్ సుబ్రమణ్య స్వామి దేవాలయంనకు, గాదెలపాలెం ఈశ్వరుని ఆలయానికి,గోకవరం నుండి తంటికొండ వెళ్లే దారిలో ప్రయాణికులకు విశ్రాంతి కోసం లక్ష రూపాయలకు పైగా వెచ్చించి సోఫా సెట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్ డా.వనజా కుమారి, మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ,పాలూరి బోసు బాబు, బద్ధిరెడ్డి అచ్చన్నదొర, మలిరెడ్డి సిరి,బద్దిరెడ్డి బాబి, పులపర్తి బుజ్జి, పైలా శ్రీనివాసరావు, పాలాడి శ్రీనివాసరావు, చింతల రామకృష్ణ, నాగం వెంకటపతి, చింతల నాగు,గంటిపూడి శ్రీధర్,గెడ్డం బాబు, చోడిశెట్టి గోపి, బీశెట్టి వెంకటేశ్వరావు చీకట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# భగాయత్ కాలనీలను అభివృద్ధి పరచాలి

### జిహెచ్ఎంసి కమిషనర్
### ఆమ్రా పాలిని కలిసిన కార్పొరేటర్ శ్రీవాణి




**రామంతాపూర్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** రామంతపూర్ బాగాయత్ కాలనీలను అభివృద్ధి పరచాలని కోరుతూ రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి సోమవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భగాయత్ కాలనీలు ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు గడచినా ఎటువంటి అధికారిక గుర్తింపు లేకుండా ఉన్న కారణంగా ఎటువంటి డెవలప్మెంట్కు నోచుకోలేక పోయాయని, ల్యాండ్ అక్విజేషన్ 2005-2006 చేయడం జరిగిందని, అప్పటి ప్రభుత్వం 2020 నవంబర్ లో డి నోటిఫికేషన్ చేసి గెజిట్ రావడం జరిగిందని తెలిపారు. కానీ ఇప్పటివరకు జిహెచ్ఎంసిలో విలీన ప్రక్రియ జరగలేదని, ఎటువంటి అధికారిక గుర్తింపు పనులు జరగడం లేదని వినతిపత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. దానికి కమిషనర్ సానుకూలంగా స్పందించి జిహెచ్ఎంసిలో విలీన ప్రక్రియ మొదలు పెట్టాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. బాగాయత్ కాలనీల ప్రజలు ఈ ప్రక్రియకు సహకరించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు రాజేశ్వరరావు, తిక్కా రెడ్డి, అల్లాడి నిరంజన్ గౌడ్, పెంటమ్ రాజు, విద్యాసాగర్ శర్మ పాల్గొన్నారు.

# పది రూపాయల భోజనానికి పినపాక చేయూత

### గత రెండు సంవత్సరాలుగా
### భోజనం అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థలు



**షాద్ నగర్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** షాద్ నగర్ పట్టణం విజయనగర్ కాలనీ లో శ్రీ రామలింగేశ్వర సహకార సమితి సహకారంతో ఉపాధ్యాయ సేవా వారధి, కల్పవృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా నిత్యం ఈ అన్నపూర్ణాలయంలో పది రూపాయలకే భోజనాన్ని అందిస్తున్నారు. ఈ రోజు కార్మిక నేత పినపాక ప్రభాకర్ మంగా దేవిల కుమార్తె జన్మ దినం సందర్భంగా అన్నపూర్ణాలయానికి విరాళం అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు, పెద్దలు నిత్యం పేదలకు ఈ పది రూపాయల భోజన్నాన్ని అందించటం సంతోషదాయకం అన్నారు. దాతల సహకారంతో నిత్యం ఈ కార్యక్రమాన్ని కొనసాగించటం చాలా గొప్ప విషయం అన్నారు. సహకరించిన దాతలు పినపాక ప్రభాకర్, కోట శేఖర్,మాజీ కౌన్సిలర్ పెంటయ్య, ఎ.సంపత్ రెడ్డి లకు అన్నపూర్ణాలయం నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో బుచ్చయ్య, శ్రీశైలంగౌడ్, పాతూరి బ్రహ్మయ్య, బెన్నూరి రమేష్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ నాదర్ గుల్ మెయిన్ రోడ్డు నిర్మాణ పనులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత రెడ్డి పరిశీలించి, నాణ్యత లోపం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి రఘు, డీఈఈ యాదయ్య, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, నాయకులు బంగారి బాబు, సుభాన్ యాదవ్, బంగారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

*–బాలాపూర్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):*

## బొంతు భారతమ్మకు రజిత రెడ్డి నివాళి



**ఉప్పల్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అమ్మ బొంతు భారతమ్మ ఆదివారం స్వర్గస్తులయ్యారు. ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితా రెడ్డి బొంతు భారతమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్, చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి లను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ప్రజా ప్రభుత్వంలో పేగువంతమైన అభివృద్ధి పనులు

### ఉప్పల్‌హిల్స్‌లో ఆత్మీయ సమావేశం



**ఉప్పల్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా పెరిగిందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో అభివృద్ధి పనులను చేపడుతూ సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా తెలిపారు. రాష్ట్రంలో నడుస్తుంది సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా ప్రభుత్వమన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధినే లక్ష్యంగా పని చేస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ డివిజన్‌లోని ఉప్పల్ హిల్స్‌లో జరిగిన ఆత్మీయ సమావేశానికి పరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్లో వేగం పెరిగిందన్నారు. ప్రతి పనికి రూ.కోట్లల్లో నిధులను రప్పించి పనులను చేపడుతున్నట్టుగా తెలిపారు. అతిత్వరలో ఉప్పల్ హిల్స్ లో 50 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో పాటు పలు అభివ్రుది కార్యక్రమాలు చేపటనున్నట్టుగా తెలిపారు. కార్యక్రమంలో దుర్గం నవీన్ యాదవ్ అబ్బయ్య తోట శ్రీనివాస్ రెడ్డి గోవింద్ కుమార్ స్వామి, పి.రామచంద్రర్ సత్యనారాయణ చారి సుధాకర్ రెడ్డి, మేడిశెట్టి క్లైమేట్ దినేష్, రాజు చారి సతీష్, కుమార్ కే రవీందర్ రెడ్డి సోమేశ్ కురుమ, శ్రీనివాస్ గౌడ్, కావలి వెంకటేష్ యాదవ్,డి. యాదగిరి స్వప్న రెడ్డి అరుణ నిర్మల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతకు ఘన సన్మానం



**అంబర్ పేట, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** విదేశాల నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డిని నల్లకుంట డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మాంచి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్. అజయ్ కుమార్, దేవిరెడ్డి విజితా రెడ్డి, రామ్మోహన్, సాగర్ రెడ్డి, శరత్ ముదిరాజ్, జి.మధుసూదన్ రెడ్డి,సిహెచ్ మురళీకృష్ణ, గొర్ల లక్ష్మణ్,సి. హరినాథ్, రాధాకిషన్ తదితరులు పాల్గొని హరినాథ్ రెడ్డిని సన్మానించారు.





జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం లోని ఏకశిల ఇంటర్నేషనల్ స్కూల్ నందు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ పాఠశాలలో బతుకమ్మను అలరించి విద్యార్థులు ఉపాధ్యాయులు ఆట పాటలతో సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా స్కూల్ చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి.వైస్ ప్రిన్సిపాల్ రామాంజనేయులు. స్కూల్ ఇంచార్జి శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

*-గద్వాల, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):*

## పల్లవి మోడల్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు



**తూప్రాన్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పల్లవి మోడల్ స్కూల్ లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటిరోజు బతుకమ్మను ఏర్పాటు చేసి ఆట పాటలతో సరదాగా గడుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ పివి. రమణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమన్నారు. ఇక్కడ ప్రాంత ప్రజలకు బతుకమ్మ దసరా పెద్ద పండుగని, అందరికీ తమ పాఠశాల తరపున ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాకేష్ కుమార్ దేశ్ పాండే, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిసిసిఐ సెక్రటరీ జైషాకు వీడ్కోలు



**తిరుపతి, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** తిరుమల తిరుపతి శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుపతి విమానాశ్రయంకు విచ్చేసిన బీసీసీఐ సెక్రటరీ జైషాని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సానా సతీష్ బాబు,ఏసీఏ స్టేట్ ఇన్ ఫ్రా కమిటీ చైర్మన్, చిత్తూరు డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్) మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి దుశ్యాలతో సత్కరించారు. అదేవిధంగా శ్రీవారి దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఎచూరి మరణం దేశానికి తీరని లోటు



**బాలాపూర్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** ఏచూరీ సీతారాం మరణం దేశానికి తీరనిలోటు అని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఆదివారం సీపీఎం మండల నాయకులు దాసరి బాబు ఆధ్వర్యంలో మీర్పేట్ లో జరిగిన సంతాప సభకు పలువురు నాయకులు పాల్గొన్నారు. సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అజాత శత్రువని, ఆయన ఆశయసాధన కోసం నేటి యువత కృషిచేయాలని అన్నారు. భారత రాజకీయాలలో ఆయన చతురత, కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిపిఐ నాయకులు జి.రాములు బాలాపూర్ మండల సిపిఐ కార్యదర్శి వెంకట్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు అరవింద్ శర్మ, నాయిబ్రాహ్మన రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్, సంఘం నాయకులు రాజలింగం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్, సీనియర్ నాయకులు ధనుంజయ సిపిఎం పార్టీ, మల్లికార్జున్, ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, ఎస్సీ సంఘం రాష్ట్ర నాయకులు రమేష్, శ్రీనివాస్, ఏం చంద్రయ్య, జిహెచ్ఎంసి నాయకులు సిహెచ్ యాదగిరి, డి బావమ్మ, శ్రీధర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో గర్భిణీలకు శ్రీమంతాలు



**దమ్మపేట, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** పోషణ అభియాన్ కార్యక్రమం లో భాగంగా పోషణ అభియాన్ మాస కార్యక్రమం లో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ దమ్మపేట పరిధిలో దమ్మపేట వన్ అంగన్వాడి కేంద్రంలో కార్యక్రమాలు శ్రీమంతాలు అక్షరాభ్యాసాలు కార్యక్రమాలు నిర్వహించారు. సూపర్వైజర్, సిడిపిఓ హేమ సత్య గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల రోజులు పోషణమాస కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించారు. మల్లారం సెక్టర్లో ఈ కార్యక్రమానికి సిడిపిఓ హేమ సత్య, సూపర్వైజర్ బి, సాలమ్మ, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

# రామచంద్రాపురంలో పాఠశాల భవనం ప్రారంభం

### పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం



**రామచంద్రాపురం, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రోత్సహించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో మన ఊరు మనబడి పథకం ద్వారా కోటి 23 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నూతన భవనాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. పాఠశాల నిర్మాణానికి జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సిఎస్ఆర్ ద్వారా 40 లక్షల రూపాయలు కేటాయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల తీర్చిదిద్దామని తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరులో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ భవనాల్లో విద్య రంగాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, అదే స్థాయిలో ఫలితాలు రావాలని కోరారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో బాలికలకు స్వీయ రక్షణపై శిక్షణ అందించాలని కోరారు. దేశ భవిష్యత్తు తరగతి గది నాలుగు గోడల మధ్య నిర్మితమవుతుందన్న స్వామి వివేకానంద సూక్తికి అనుగుణంగా ప్రతి విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, పంచాయతీరాజ్ డిఈ సురేష్, మండల విద్యాధికారి రాథోడ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పరమేష్ యాదవ్, ఐలేష్, సీనియర్ నాయకులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీహెచ్సీలలో సీనియర్లను బదిలీ చేయండి

- ప్రజలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరైన మందులు, ల్యాబ్ ను ఏర్పాటు చేయాలి
- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్.



**వలిగొండ, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24 గంటల అత్యవసర వైద్య సదుపాయాలు, కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ గత పది సంవత్సర కాలం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గత పాలకుల అండతో వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తిష్ట వేసి ప్రజలకు సరైన వైద్యం అందించడం లేదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరైన మందులు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే సరైన ఆధునాతనమైన యంత్రాలు అందించి ల్యాబ్ టెక్నీషియన్ సెంటర్ లను కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. మండలంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బందిని ప్రక్షాళన చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్, ఉన్నారు.

### మాతృ మరణాల పై సమీక్ష..

## జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్



**వికారాబాద్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ డాక్టర్లకు, వైద్య సిబ్బందికి సూచించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ అధ్యక్షతన జిల్లా మాతా శిశువు సంరక్షణ అధికారిణి డాక్టర్ వై. పవిత్ర, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ తో కలిసి , డాక్టర్లతో, వైద్య సిబ్బందితో గత ఏప్రిల్ నెల నుండి జిల్లాలో జరిగిన (5) మాతృ మరణాలను అనుసరించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ మాట్లాడుతూ మాతృ మరణాలు జరగడానికి గల మూల కారణాలను కనుగొనే విషయంపై చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. మాతృ మరణాలు జరగడానికి వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వలన జరిగినయా, సకాలంలో వైద్యం అందక నా, ఇతర వేరే కారణాలు ఏవైనా ఉన్నాయా అని సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇకముందు మాతృ మరణాలు జరగకుండా నియంత్రించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. మాతృ మరణాలు జరగకుండా చూడవలసిన పూర్తి బాధ్యత డాక్టర్లదే, వైద్య సిబ్బందిదే అని వారి బాధ్యతలను గుర్తు చేశారు. మాతా శిశు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డెమో శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డులో ఏకలవ్య జెండా ఆవిష్కరణ



**మౌలాలి, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** ఇరుకుల కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చి 48 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం మీర్పేట్ హెచ్.పీ కాలనీలో ఏకలవ్య జెండాను ఆవిష్కరించారు. కూరాకుల మల్లికార్జున్ ఆధ్వర్యంలో పూర్వీకులను స్మరించుకుంటూ జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి కుమార్ ఉపాధ్యక్షులు రాంపల్లి నరసింహ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ 1956-1976 వరకు 20 సంవత్సరాలు తెలంగాణ ఎరుకల అమరవీరులు అలుపెరుగని ఉద్యమాలు పోరాట ఫలితమే ఆనాడు ఢిల్లీకి వెళ్లి వంటావార్పు చేసి మా ఎరుకల కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎనలేని పోరాటం చేశారు. ఆ పోరాట ఫలితమే ఈరోజు సెప్టెంబర్ 30న ఎస్ టీ జాబితాలో చేర్చి నేటికి 48 పూర్తయిన సందర్భంగా ఏకలవ్య జెండాను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు ఎరుకల సంఘం నాయకులు రాములు, నరసింహ, భాస్కర్, నవీన్, చిన్న, నరేష్, మధు, సురేష్, కూరాకుల లక్ష్మి, దుర్గావేణి, మహేశ్వరి, మాదేవి, వర్షిణి, ప్రవీణ్, ఈశ్వరి, అనిల్, వివిధ కాలనీ నాయకులు నవీన్ గౌడ్, యాకూబ్, నవీన్, అశోక్, బాలరాజు హరిప్రసాద్, కుమార్ మహేందర్, ఆకాష్, యెల్లం యాదగిరి, ప్రకాష్ రాజు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చేతన ఫౌండేషన్ చేయూత



**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** మహిళా స్వయం సాధికారతలో భాగంగా సోమవారం స్థానిక రాయల్ కౌంటి రిసార్ట్ ప్రాంగణంలో చేతన సంస్థ సౌజన్యంతో వికసిత ఫౌండేషన్ నేతృత్వంలో కుట్టు మిషన్లు శిక్షణ పొందిన 20 మంది మహిళలకు మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేతన సంస్థ చైర్మన్ వెనిగళ్ల రవికుమార్ చేస్తున్న సేవలు మరువలేనివి అని అన్నా రు. ఈ సందర్భంగా వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ సంస్థ అందిస్తున్న సేవలతో సమాజంలోని అట్టడుగు వర్గాల వారు కొందరైనా ఉన్నత స్థితికి వస్తే తమకు అదే సంతోషం అని అన్నారు. పూర్తి స్థాయి లో తాము అండదండలు అందించలేక పోయినా ఎవరి పాటికి వారు తమ కాళ్ల మీద నిలిచేలా సహకరిస్తామని ఇదే తమ చైర్మన్ రవికుమార్ ఆశయమని స్పష్టం చేశారు. ఉపాధికి ఉపకరించే కార్యక్రమాలతో పాటు కృత్రిమ అవయవాలు అందచేత, ప్రకృతి వైపరీత్యాలలో ప్రజలకు అండగా పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల వారికి కూడా తమ సేవలు ప్రచారానికి దూరంగా అందించడం విశేషమని కొనియాడారు. చేతన సేవలు వివరిస్తూ, సమాజ సంక్షేమం కోసం చేతన చేస్తున్న కృషి మరువలేనిదని అన్నారు. మహిళా సంక్షేమంలో చేతన సంస్థ చైర్మన్ వెనిగళ్ళ రవికుమార్ మరింత విస్తృత సేవలు అందించాలని వారికి వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, శివ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో.. కేంద్ర విజిలెన్స్ కమిషన్ అవగాహన సదస్సు



**ఉప్పల్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** కేంద్ర విజిలెన్స్ కమీషన్ వారి అవగాహనా వారోత్సవాల సందర్భంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, నాచారం వారి భాగస్వామ్యంతో విద్యార్థినీ విద్యార్థులకు అవినీతి అంశంపై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ అవినీతి, పక్షపాతం, బంధుప్రీతి రహితంగా కార్యాచరణ కొనసాగించడం ద్వారా మాత్రమే భారత సమాగ్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. మనదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ పురోగతికి అవినీతి ప్రధాన అవరోధమని వారు తెలియజేశారు. నిఘా జాగృతి వారోత్సవాలలో భాగంగా బిఈఎల్ నుండి డిప్యూటీ జనరల్ మేనేజర్ బి. ఉమామహేశ్వర రెడ్డి, అవినీతి, సివిసి పై క్విజ్ ని నిర్వహించగా యూనిట్ విజిలెన్స్ అధికారి రూత్ బెక్కం విద్యార్థులచే అనీనీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ మేనేజర్ జి. రమేష్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యాసరచన పోటీలని నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ పిఓ జల్దా విశ్వనాథ్ కుమార్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.విజయ్ కుమార్, డా.జి.తిరుపతయ్య, కళాశాల సాహిత్య విభాగం తరపున డా.ఆర్. చంద్రసాగర్, పి.ధనలక్ష్మి, వై.అనిత, కె.విద్య లు కార్యక్రమాలను సమన్వయ పరిచారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రకటించారు.

## 80 కోట్లతో.. వాజ్ పాయ్ నగర్ ఆర్ యూబి నిర్మాణం

### ఆర్ యుబిని పరిశీలించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ పరిధి వాజపేయి నగర్ ఆర్ యు బి నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం కానున్న సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం రైల్వే అధికారులు, వాటర్ వర్క్స ఎలక్ట్రికల్ శాఖలకు సంబంధించిన ఇంజనీర్లతో కలిసి ఏరియాలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. స్థానిక ప్రజల ఆస్తులు ఎక్కువగా కోల్పోకుండా, భవిష్యత్తులో ట్రాఫిక్ పెరిగే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన విధంగా ఆర్ యు బి నిర్మాణం జరుగుతాయని, 80 కోట్ల కేంద్ర నిధులతో జరగనున్న ఈ పనులు మూడు నెలల్లో ప్రారంభమై, సంవత్సరం లోపు పూర్తవుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ రైల్వేస్ సంజీవ్ కుమార్, ఈఈ ఆర్అండ్ బి.శ్రీనివాస్ మూర్తి, జెఈ అర్ అండ్ బి.రంజిత్, వాటర్ వర్క్స డిజీయం రాజు, మేనేజర్ నవీన్, ఎలక్ట్రికల్ ఏడీఈ యాదగిరి, ఏఈ గోపాల్, నాయకులు జగదీష్ గౌడ్, పరశురామ్ రెడ్డి, జెఎసి వెంకన్న, జికె హనుమంత్ రావు, రాము యాదవ్, ఉపేందర్ రెడ్డి, చిన్న యాదవ్ మధు సూధన్ రెడ్డి, సాయి గౌడ్, సూరి బాలకృష్ణ తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు బోరుభద్ర విద్యార్థి




**శ్రీకాకుళం, సెప్టెంబరు 30 (నిఘా న్యూస్):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగబోయే రాష్ట్రస్థాయి అండర్ -17 కబడ్డీ పోటీల్లో పాల్గొనే శ్రీకాకుళం జిల్లా జట్టుకు సంతబొమ్మాళి మండలం బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విద్యార్థి పరపటి ప్రేమ్ చంద్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కబడ్డీ క్రీడలో ప్రతిభ చూపిన ప్రేమ్ చంద్ ను, అత్యుత్తమ శిక్షణ నిచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి.తిరుపతి రావును, ఎమ్.సాయి శివాని లను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విద్యార్థులు రాణిస్తారని అన్నారు. అభినందించిన వారిలో ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ, ఉపాధ్యాయులు టి.లోకేశ్వర రావు, డి.ఉమా శంకర్, వెంకట రెడ్డి, కె.త్రినాధ రావు, బాడాన రాజు, డి.ఉమాదేవి,కె.రమణమ్మ, టి.విజయ లక్ష్మి, బి.నాగమణి, కె.తవిటి రెడ్డి, బి.రజని, జి.జగదాంబ, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతి రావు, శంకర రావు, గోపాలరెడ్డి, కమల కుమారి, సుశీల దేవి, సాయి శివాని, కృష్ణ, త్రివేణి,రవి పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో అలసత్వం తగదు

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేర్చాలి
- తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల
- 676 మంది లబ్ది దారులకు పంపిణీ



సంగారెడ్డి, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో నిరుపేద కుటుంబాల పిల్లల పెండ్లిళ్ళ ఆర్థిక తోడ్పాటు కలిగించేందుకు సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. కొన్ని కారణాల వల్లే నేడు చెక్కుల పంపిణీ ఆలస్యం అవుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు.సోమవారం వివిధ మండలాలకు చెందిన నిరుపేద కుటుంబాల లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా రాష్ట విద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరు కావాల్సివుంది. మంత్రి వేరే కార్యక్రమం ఉండటంతో హాజరు కాలేక పోవడం వల్ల స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ చెక్కులు లబ్దిదారులకు సకాలం అందిస్తే ప్రయోజనం జరుగుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సకాలంలో చెక్కులు అందేవని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు దృష్టి సారించాలని పేర్కొన్నారు. 676 మంది లబ్ది దారులు ఈ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పోరేషన్ చైర్మన్ నిర్మల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి కోసం కృషి చేస్తుందన తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ రెండవ విడతగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని తెలిపారు. అరు గ్యారంటీ తప్పక అమలు చేస్తామని పేర్కొన్నారు.త్వరలోనే మహిళా మనులకు మహాలక్ష్మి పథకం ద్వారా లబ్ధి చేకూరనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చెర్మన్ బోంగుల విజయలక్ష్మి, సిడిసి చైర్మన్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు అధికారులు పాల్గొన్నారు.



దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు అంబర్ పేట మహంకాళి దేవాలయం ముస్తాబవుతుంది. అంబర్ పేట దేవాస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయం వద్ద కుంకుమార్చన, పుష్పార్చన పూజల కోసం, అన్న ప్రసాద వితరణ కోసం చలువ మంటపాలను ఏర్పాటు చేస్తున్నాం. అదేవిధంగా 9 రోజులపాటు హెూమాలు నిర్వహించడానికి వీలుగా దేవాలయంలో హెూమ గుండాలను సిద్ధం చేశారు.

*-అంబర్ పేట్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):*

## 620 మందికి.. దేవస్థాన సేవా సమితిలో సభ్యత్వం



అంబర్ పేట్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్): అంబర్ పేట దేవస్థాన సేవాసమితి ఆధ్వర్యంలో 620 మందికి కొత్త సభ్యత్వాన్ని ఇచ్చారు.అంబర్ పేట్ మున్సిపల్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో దేవస్థాన సేవా సమితి అధ్యక్షుడు వై.శంకర్ గౌడ్ కొత్త సభ్యులతే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవా సమితి ప్రధాన సలహాదారుడు దుర్గ ప్రసాద్ రెడ్డి, చైర్మన్ జ్ఞానేశ్వర్ గౌడ్, బొడ్రాయి పునర్ నిర్మాణ కమిటీ కన్వీనర్ చింతల శ్రీనివాస్ ముదిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం లక్ష్మణ్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్ రంగంపల్లి రాజు,సుధాకర్, కిషోర్, రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి

### బిఆర్ఎస్ నాయకుల నిరసన




పెబ్బేరు, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొర్రీలు లేకుండా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రూ.2 లక్షల రుణమాఫీ, రైతుభరోసా అమలు చేయాలని పెబ్బేరు మండల బీఆర్ఎస్ నేతలు సుభాస్ చంద్రబోస్ చౌరస్తాలో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వనం రాములు మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రజలకు అమలు కాని హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, నేడు వాటిని నెరవేర్చలేక కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. తదనంతరం తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి

### ప్రొద్దుటూరు లో శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ ఏర్పాటు



ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్): పేద, మధ్య తరగతి ప్రజలు వున్న ప్రొద్దుటూరులో వైద్య సేవలు అందుబాటు ధరలో వుంచాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ప్రొద్దుటూరు లో శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ ఏర్పాటు ప్రయోజనకరమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ అన్నారు. పట్టణంలోని గాంధీ రోడ్డు లో ఏర్పాటు చేసిన శ్రీశ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ ను సోమవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు వున్న ప్రొద్దుటూరులో వైద్య సేవలు అందుబాటు ధరలో వుండాలని యాజమాన్యానికి సూచించారు. బిపి, షుగర్, కార్డియాక్ సేవలకు శ్రీశ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ పేరెన్నిక కలిగిందని, క్యాథ ల్యాబ్ కలిగి వుండటం విశేషమన్నారు. పేదలు, రైతులు అధికంగా ఉన్న ప్రొద్దుటూరు ప్రజలకు తక్కువ ధరలకే వైద్య సేవలు అందించి ప్రయోజనం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి, ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ఆసుపత్రి యాజమాన్యం రామచంద్ర రెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి, వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్త బుట్టల పంపిణీ



మేడ్చల్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్): గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ నాలుగవ వార్డులో కౌన్సిలర్ అమరం సరస్వతి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ, కమిషనర్ ఏ స్వామి, శానిటేషన్ సూపర్వైజర్ నరసింహ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మున్సిపల్ స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు సెమిస్టర్ 2 పుస్తకాల పంపిణీ




బిక్కవోలు, 30 సెప్టెంబర్ (నిఘా న్యూస్): తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2024 -25 విద్యా సంవత్సరానికి సెమిస్టర్ 2 పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పందలపాక ఉపసర్పంచ్ పడాల వెంకట రామారెడ్డి చిన్న బుజ్జి హాజరయ్యారు విద్యార్థులకు సెమిస్టర్ 2 పార్టీ పుస్తకాలను ఉపసర్పంచ్ వెంకటరామరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం పుస్తకాలు బరువును తగ్గించేందుకు సెమిస్టర్1 సెమిస్టర్ 2 గా విడివిడిగా పాఠ్య పుస్తకాలను అందజేయడం జరిగిందని పాఠశాల ప్రారంభోత్సవమున మొదటి సెమిస్టర్ పుస్తకాలను అందజేయగా, అర్ధ సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా రెండవ సెమిస్టర్ పుస్తకాలను విద్యార్థులకు అందజేయడం జరిగిందని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు గున్నం శ్రీనివాస్ చౌదరి మాజీ ఎంపిటిసి అనుసూరి నాగేశ్వరరావు ఎస్ఎంసి చైర్మన్ పంపన వీర సత్యనారాయణ కమిటీ సభ్యులు ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరారెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో కొనసాగిస్తాం

### సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి



తాండూరు, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్): సొసైటీని అభివృద్ధి పథంలో కొనసాగిస్తామని సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి అధ్యక్షతన రైతులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి మాట్లాడుతూ సొసైటీని అభివృద్ధి పథంలో కొనసాగించడంలో భాగంగా నూతన రైస్ మిల్ నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో నూతనంగా నిర్మాణమైన రైస్ మిల్ ప్రారంభోత్సవం ఉంటుందని అన్నారు. అదేవిధంగా నూతన పెట్రోల్ బంక్ నిర్మాణానికి కార్యవర్గ సభ్యుల సమక్షంలో తీర్మానం చేయడం జరిగిందని వెల్లడించారు. రైతులకు కావలసిన ఎరువులను సొసైటీ ద్వారా విక్రయించడం జరుగుతుందని వివరించారు. బంగారంపై రుణాలను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. సొసైటీ అభివృద్ధికి మండల పరిధిలోని రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ



ములుగు, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్): జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ.శబరిష్ సోమవారం నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా దొంగతనాలు ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని పోగొట్టుకున్న నగదు, వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలని ఇందుకోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున సీసీటీవీ కెమెరాలను అమర్చడం జరిగినదని ఇప్పటికే జిల్లా ప్రారంభం నుండి చివర సరిహద్దు వరకు నలుమూలలా కవర్ చేస్తూ 370 సీసీటీవీ కెమెరాలను అమర్చగలిగామని ఎటువంటి నేరం జరిగిన క్షణాల్లో నేరుస్తున్ని పట్టుకోగలమని జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఇంటిగ్రేటెడ్ సీసీటీవీ కమాండ్ కంట్రోల్ ను ఏర్పాటు చేయడం జరిగినదని, అనుమానాస్పద వ్యక్తులను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతున్నదని నేర పరిశోధన నేర నిరూపణలో సీసీటీవీల పాత్ర చాలా ప్రాముఖ్యం కలిగి ఉన్నదని ఎస్పీ. శబరీష్ వివరించారు. ప్రజావాణి, గ్రామ సభలలో పోలీస్ శాఖకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విని వాటి పరిష్కార దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గంజాయి తరలించిన, అమ్మిన వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని, వారిపై నిఘా వ్యవస్థను బలోపేతం చేశామని పట్టుబడిన వ్యక్తులపై నార్కోటిక్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని ఎస్పీ. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి మహేష్ బి గితే ఐపీఎస్, అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ ములుగు రవీందర్, డిఎస్పి డిసిఆర్బి రాములు, ములుగు సిఐ.శంకర్, పస్రా సిఐ.రవీందర్, ఏటూరునాగారం సిఐ.శ్రీనివాస్, వెంకటాపురం సిఐ కుమార్, ములుగు ఎస్సై. వెంకటేశ్వర్లు, వెంకటాపూర్ ఎస్సై సతీష్,పస్రా ఎస్సై కమలాకర్, తాడ్వాయి ఎస్సై. శ్రీకాంత్ రెడ్డి,ఏటూర్ నాగారం ఎస్సై.తాజుద్దీన్, మంగపేట ఎస్సై.టీవీ సూరి, వాజేడు ఎస్సై.హరీష్, పేరూరు ఎస్సై.కృష్ణ ప్రసాద్, వెంకటాపురం ఎస్సై. తిరుపతి, కన్నాయిగూడెం ఎస్సై.వెంకటేష్, డిసిఆర్ బి ఎస్ఐ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కరకుదురులో కూటమి నేతల పర్యటన



పెదపూడి, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్): కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో కొన్ని వార్డుల్లో బాగోలేని సిమెంట్ రోడ్లు డ్రైన్లు త్రాగునీరు సమస్యలు గురించి గ్రామ ప్రజలను కూటమి నాయకులుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ సింగినీడి నాగ తిరుపతిరావు తూర్పుగోదావరి జిల్లా కోశాధికారి సాన శ్రీను వీరిద్దరూ మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కరకుదురు గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయో వాటిని పరిశీలించి ఒక నివేదిక తయారు చేసి ఎమ్మెల్యే కి అందజేయడం జరుగుతుందని వివరించారు.కరకుదురు గణేష్ నగర్ లో ఉన్నటువంటి పనులు గ్రామంలో ఉన్న పనులు అన్ని గుర్తించి గత ప్రభుత్వం ఏ పనులు చేయకుండా కుంటు పడిపోయిందిని, రోడ్లు, డ్రైన్లు, కుళాయిలు ఏవి కూడా సరిగ్గా లేవని, అవి అన్ని తీర్మానం చేసి గ్రామ సచివాలయానికి ఇచ్చి గ్రామాన్ని పూర్తిగా డెవలప్మెంట్ చేసుకోవాలని ఉద్దేశంతో ఇబ్బంది పడుతున్నారని, కాబట్టి వారి సమస్యలు తెలుసుకోవడానికి కూటమి నాయకులు ప్రజలు సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంఐదు సంవత్సరాలు కూడా గ్రామాన్ని ఏమి అభివృద్ధి చేయలేదు. కాబట్టి కూటమి ప్రభుత్వం తరపున ప్రజలు సమస్యలు తెలుసుకుంటు న్నామని, గత ప్రభుత్వంలో గ్రామంలో గుప్పెడు మట్టి ఎక్కడ వెయ్యలేదని, మూడు నెలల్లోనే 30 లక్షల రూపాయలు సిమెంట్ రోడ్లు వేయడానికి శాంక్షన్ అయిందని, త్వరలో గ్రామంలో ఉన్న రోడ్లు డ్రైన్లు బాగు చేసి వాటర్ ప్రాబ్లం అనేది లేకుండా కూడా చూస్తామని భరోసా కల్పించారు.అలాగే గ్రామంలో రెండు చెరువులు ఉన్నాయని ఆ చెరువుల దగ్గర ఒక పార్క్ తయారు చేసి ఉదయం సాయంత్రం వాకింగ్ చేసుకునే విధంగా అభివృద్ధి చేయమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని కోరడం జరిగిందని, మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా కూడా వాటిని పరిష్కరించి గ్రామాన్ని అత్యంత డెవలప్మెంట్ గా కరకుదురు గ్రామాన్ని తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కారణం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగనీడి దత్తుడు, సాన శ్రీను, సాన రాంబాబు, నక్క వెంకన్న, తోటకూర చక్ర దొరబాబు, చలికి శ్రీనివాస్, సాన వీరబాబు, ఆనాలబ్రహ్మం, పాఠం శెట్టి వెంకట్రావు, బత్తుల సత్తిబాబు, నరాల శెట్టి రాజు, గుండ సోమలమ్మ, కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐదవ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### స్థానిక కౌన్సిలర్ కొత్త సురేఖ గౌడ్



దమ్మాయిగూడ, సెప్టెంబర్30 (నిఘా న్యూస్): దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో రూ.8లక్షలు మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులకు స్థానిక కౌన్సిలర్ కొత్త సురేఖ గౌడ్ తో కలసి సోమవారం దమ్మాయిగూడ మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత గౌడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 5వ వార్డు లక్ష్మి నగర్ ఫేస్ -3 లో రూ.4 లక్షల రూపాయలతో సి సి రోడ్డు నిర్మాణ పనులకు, నాలుగు లక్షల రూపాయలతో డ్రైనేజీ కాలువ నిర్మాణం మున్సిపల్ అభివృద్ధి పనులకు మున్సిపల్ సాదారణ నిధులతో శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత గౌడ్, స్థానిక వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖ, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాలనీ ప్రెసిడెంట్ లు, మహిళలు,కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



అడ్డగుదూర్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండల పరిధిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక వ్యక్తిని, ట్రాక్టర్ ను పట్టుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే ఆజింపేట గ్రామానికి చెందిన కన్నెబోయిన వెంకటేష్ తండ్రి రాములు అను వ్యక్తిని అడ్డగూడూరు మండల పరిధిలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ మూసి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ఇట్టి సమాచారం తెలుసుకుని వారిని, ట్రాక్టర్ ను పట్టుకొని అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ డి.నాగరాజు తెలిపారు.

## సెకండరీ గ్రేడ్ టీచర్ ఉద్యోగం సాధించిన అసర్ల



అడ్డగూడూరు, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డియస్సీలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్.జి.టి)ఫలితాల్లో అడ్డగుడూర్ మండల కేంద్రానికి చెందిన అసర్ల మహేశ్వరి జిల్లా వ్యాప్తంగా 38 వ ర్యాంక్ తో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## వక్క మార్కెట్ యాడ్ స్థల పరిశీలన



అమలాపురం, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్): మండల పరిధిలో ఉదుగూరు గ్రామం వద్ద ఉన్న ప్రభుత్వ స్థలం నందు మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయడానికి మార్కెటింగ్ ఆర్ జె డి రామాంజ నేయులు సోమవారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వీరి వెంట ఏటీఎం నరసింహమూర్తి పాల్గొన్నారు. ఆర్జెడి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయానికి ఈ ప్రాంతంలోని రైతులు తమలపాకు కు గిట్టుబాటు ధర లేదని ఫిర్యాదు చేయడంతో పరిశీలన నిమిత్తం విచ్చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ్ముడేపల్లి తదితర ప్రాంతాల్లోనీ తమలపాకు రైతులతో మాట్లాడి వారి పరిస్థితిలను అధ్యయనం చేసినట్లు పేర్కొన్నారు అనంతరం మార్కెట్ యార్డ్ స్థల పరిశీలన చేసి ఏర్పాటు చేయడానికి అనువుగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందజేసి త్వరలో వక్క మార్కెట్ ఏర్పాటు చేయడానికి కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు టిడిపి నాయకులు ఉగ్ర నరసింహ, మాజీ సర్పంచ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం జిల్లాలో ఎస్ఐల బదిలీలు



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లాలో వీఆర్ లో ఉన్న 9 మంది ఎస్సైలను జిల్లాలోని వివిధ విభాగాలకు ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఆదివారం బదిలీ చేశారు. పారినాయుడు - స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. మధుసూదనరావు - సిక్స్, కృష్ణ ప్రసాద్ సీసీఎస్ కు, సిద్ధార్థమార్ ట్రైనింగ్ సెంటర్ అటాచ్ టాస్క్ ఫోర్స్, రాజేశ్ డీపీటీసీ కు అటాచ్ టాస్క్ ఫోర్స్, రవికుమార్ డీపీటీసి కు, కిషోర్ వర్మ,పోలీస్ కంట్రోల్ రూమ్ కు,కోటేశ్వరరావు పోలీస్ కంట్రోల్ రూమ్ కు, అమీర్అలీ డిసిఆర్బికి బదిలీ అయ్యారు.

## వృత్తి విద్య కోర్సులలో.. ప్రవేశానికి గడువు పొడిగింపు



**వరంగల్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** 2024-25 విద్య సంవత్సరానికి గాను హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం గడువును అక్టోబర్ నెల 15 వరకు పొడిగిస్తూ సోమవారం డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, తెలంగాణ రాష్ట్రం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల, హనుమకొండ ప్రిన్సిపాల్ ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ వృత్తివిద్య కోర్సులలో చేరడానికి ఆసక్తి గల అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఏలాంటి అపరాధ రుసుము లేకుండా కళాశాలలో ప్రవేశం పొందడానికి అక్టోబర్ 15 తేదీ వరకు చివరి అవకాశమని, వృత్తి విద్య కోర్సులతో ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల హన్మకొండలో 10 రకాల ఇంజనీరింగ్, పారామెడికల్, కంప్యూటర్ సైన్స్, హోటల్ మేనేజ్మెంట్, డైరీ సైన్స్, కామర్స్ కు సంబంధించిన వృత్తి విద్య కోర్సులను అందిస్తున్నామని ప్రతి ఏటా అప్రెంటిస్షిప్ మేళా ద్వారా ఉపాధి అవకాశాలు విద్యార్థులకు కల్పిస్తున్నామని, పదవ తరగతి పాసైన విద్యార్థిని విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాలలో చేరాలని కోరారు.

## గిట్టుబాటు ధర లేకుంటే... గిడ్డంగులలో నిలువ చేసుకోవచ్చు

### ఉత్పత్తులకు రుణాలు తీసుకోవచ్చు




**మోత్కూరు, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** మండలంలోని పాటిమట్ల రైతువేదిక నందు యాదాద్రి భువనగిరి ఏరువాక కేంద్రం మోత్కూరు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ మొక్కల ఆరోగ్య యాజమాన్య సంస్థ వ్యవసాయ సహాయ సంచాలకులు డా.బి.జ్యోతి పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు సరియైన గిట్టుబాటు ధర లేనప్పుడు రైతులు తమ ఉత్పత్తులను గిడ్డంగులలో నిల్వ చేసుకోవచ్చని,అట్టి పంట ఉత్పత్తిల నుండి రైతుకు రుణాలు పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు.ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి ప్రధాన శాస్త్రవేత్త డా.బి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం పత్తిపంటలలో జాజురోగం విపరీతంగా వస్తుందని దీనికి గాను రైతులు 13.0.45 లేదా 19.19.19, ఆగ్రోమిన్ మాక్స్ ను పిచికారీ చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ సహాయ సంచాలకులు.డి పద్మావతి,మండల వ్యవసాయ అధికారిణి వి.కీర్తి,వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎం.అశోక్ కుమార్,టి.గోపినాధ్, ఏ.వేణు,రైతులు పాల్గొన్నారు.

## నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ పోటీలకు...

### తెలంగాణ నుండి ఎనిమిది మంది క్రీడాకారులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** 3వ నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్ షిప్-2024 పోటీలు అక్టోబర్ 3 నుండి 5 వరకు పుదుచ్చేరిలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానున్నాయని కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు డా.రొయ్యూరు సురేష్, ప్రధాన కార్యదర్శి వసంత మాధురి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా నుండి ఎనిమిది ఆటగాళ్లు బిఎం.పవన్ కుమార్, ఎం.నాగ అక్షయ, మేజర్ పద్మజ, ఎం.లక్ష్మి, చైతన్య, జి.కృష్ణ మూర్తి, ఆర్.ప్రత్యుష, కర్లింగ్ అసోసియేషన్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి అయిన వి.వసంత మాధురి ఎంపిక అయినట్టు తెలిపారు. ఇతర రాష్ట్రాలకు భిన్నంగా పోటీ ఇచ్చి తెలంగాణకు పథకాలు సాధిస్తామని వారు పేర్కొన్నారు.

# సహకార సంఘాలలో.. రైతుల పిల్లలకు విదేశీ ఋణాలు

- రంగన్న గూడెం లో జరిగిన సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో వెల్లడించిన సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



**గన్నవరం, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** రంగన్నగూడెం శ్రీ నేతాజీ వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశము సోమవారం సాయంత్రం రంగన్నగూడెంలోని కమ్యూనిటీ హాల్ లో పర్సన్ ఇన్ ఛార్జ్ (పి.ఐ.సి) అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పి.ఎ.సి.ఎస్ సీనియర్ సభ్యులు, సాగునీటి వినియోగదారులు సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ సహకార సంఘాలలో సభ్యులైన రైతుల పిల్లలకు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా లాంటి దేశాలలో ఎమ్.ఎస్ ఉన్నత విద్యకు 40 లక్షల రూపాయిలు వరకు విద్యా ఋణాలు మంజూరు చేయాలని, సంఘ పరిధిలోని సింగన్నగూడెంలో 50 మెట్రిక్ టన్నుల గోడౌన్ ను నిర్మించాలని, గత పాలకవర్గం లో దాతలు విరాళంగా ఇచ్చిన 7.7లక్షలు నిధులు దుర్వినియోగంపై విచారణ జరపాలని, భవనానికి స్థల దాత ఆళ్ళ రామయ్య భవన్ గా నామకరణం చేయాలని సర్వసభ్య సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పి.ఎ.సి.ఎస్ వేతన కార్యదర్శి కసుకుర్తి వరలక్ష్మి మాట్లాడుతూ సొసైటీ పరిధిలో 1,000మంది సభ్యులు ఉన్నారని, షేరు క్యాపిటల్ 84లక్షలు, డిపాజిట్లు 4.74కోట్లు ఉన్నాయని, ఇంతవరకూ 16.42కోట్లు వివిధ రకాల ఋణాలను రైతులకు ఇచ్చామని తెలిపారు. ఎ.పి.ఐ.సి.ఎస్ హరినాథ్ బాబు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సహకార రంగానికి ఇచ్చిన వెన్నుదన్నుతో ఉమ్మడి కృష్ణాజిల్లాలో చాలా సహకార సంఘాలలో రైతుల ఋణాలతో పాటు పెట్రోలు బంక్ లు, జనరిక్ మందుల షాపులు, పురుగు మందుల షాపులు, ఈ సేవా కేంద్రాలు నిర్వహిస్తూ అభివృద్ధి పథంలో ముందున్నాయని తెలిపారు. రంగన్నగూడెం సంఘంలోని సభ్యులు కూడా ఆ దిశలో ఆలోచన చేయాలని సూచించారు. ఈ సర్వసభ్య సమావేశంలో రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, యం.పి.టి.సి సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ బెజవాడ వెంకటకృష్ణారావు, పి.ఎ.సి.ఎస్ మాజీ ఉపాధ్యక్షులు ఆర్నేపల్లి వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. ఈ సర్వసభ్య సమావేశము లో సంఘంలోని రైతులకు, గృహనిర్మాణానికి ఋణాలు ఇవ్వాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాశ్వతంగా ఏర్పాటు చేయాలని, నూతన భవన నిర్మాణానికి విరాళములు ఇచ్చిన దాతల పేర్లతో ప్రాధాన్యతా క్రమంలో శాశ్వత శిలాఫలకము ఏర్పాటు చేయాలని తదితర తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశము లో పి.ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల దశరధ రామయ్య, రంగన్నగూడెం ఎమ్.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, కోడూరుపాడు ఎమ్.పి.సి.ఎస్ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, రంగన్నగూడెం గ్రామ టిడిపి అధ్యక్షులు మొవ్వ వేణు గోపాల్, కోడూరుపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు కొండపల్లి వెంకటేశ్వరరావు, పి.ఎ.సి.ఎస్ పరిధిలోని రైతుప్రముఖులు మైనేని కృష్ణారావు,దోనవల్లిహరిబాబు,తుమ్మలసత్యన్నారాయణ,కనకవల్లి శేషగిరి రావు, కొలుసు గంగాజలం, ఆళ్ళ పాండురంగారావు, కసుకుర్తి వెంకట నరశింహారావు,దేవరకొండ నరశింహారావు, కొలుసు గోపిరాజు తదితరులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన మాజీ పి.ఎ.సి.ఎస్ కార్యదర్శి నందమూరి బాబూరావుకు ఈ సమావేశంలో నివాళులు అర్పించారు.

# క్రీడాసక్తి ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి



### ప్రభుత్వం క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్న ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి బోయినపల్లి లో జరిగిన స్టూడెంట్స్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ్ స్కూల్స్, హాస్టల్స్ జోనల్ లెవెల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలెక్షన్ కార్యక్రమమం జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీలో పాల్గొన విద్యార్థులను అభినందించారు. వారు రాష్ట్ర, దేశ స్థాయిలో పోటీ పడే విధంగా శిక్షణ పొందాలని, అందులో వారికి మంచి భవిష్యత్తు ఉందని ఆయన మాట్లాడుతూ చెప్పారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పిఈటి, డ్రిల్ మాస్టర్లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందనలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడలకు పెద్ద పీట వేస్తుందని, తమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆటలు అంటే ఎంతో ఆసక్తి ఉందన్నారు. కామన్ వెల్త్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన నికెత్ జరీన్ కు, అలాగే ప్రముఖ క్రికెటర్ సిరాజ్ కు గ్రూప్ 1 పోస్టులతో పాటు 600 గజాల ఇళ్ల స్థలాలని ముఖ్యమంతి కేటాయించారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# గుండె వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

### భారతి నిర్మాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




**అంబర్ పేట, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** ప్రపంచ గుండె నివారణ దినోత్సవం సందర్భంగా నవ భారతి నిర్మాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రగతి విద్యా నికేతన్ హై స్కూల్లో ప్రపంచ గుండె నివారణ దినోత్సవం పురస్కరించుకొని గుండె సంబంధిత వ్యాధులపై లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 బి డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ ఆకుల రవీందర్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన శిబిరంలో షాదన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్, ప్రొ.ఫొరెన్సిక్ మెడిసిన్ ప్రొ.డా.బోయిని ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి గుండేపల్లి శ్రీనివాస్, నవ భారతి నిర్మాణం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల హేమంత్ పాల్గొని గుండె వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా మీడియా కన్వీనర్ డా.ఎం.హైజాక్ రాజ్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్ ప్రెసిడెంట్ లైన్ వాయిల శ్రీనివాసరావు, స్కూల్ చైర్మన్ ఎస్.మధుసూధన్, ప్రిన్సిపాల్ సుధాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యానికి చిన్నారి బలి

- పాఠశాల బస్ చక్రాల కింద పడి విద్యార్థి మృతి
- న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల ఆందోళన





**ముస్తాబాద్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మహర్షి ప్రైవేట్ పాఠశాలలో బస్సు చక్రాల కింద పడి చిన్నారి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన సల్కం మనోజ్ఞ రోజు వారిలాగే ఉదయం స్కూల్ బస్సులో పాఠశాలకు చేరుకుంది.పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలకు ముస్తాబై వచ్చిన చిన్నారి తిరిగిరాని లోకాలకు వెళ్ళింది.పాఠశాల ఆవరణలో బస్సు దిగి వేల్లే క్రమంలో డ్రైవర్ అజాగ్రత్తగా బస్సు ముందుకు పోనివ్వడంతో బస్సు చక్రాల కింద పడి తలభాగం నుజ్జు నుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందింది.చిన్నారి మృతితో తల్లి కుటుంబం సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించిన సంఘటన ముస్తాబాద్ మండలంలో చోటు చేసుకోవడం విషాదకరం డ్రైవర్ నిర్లక్ష్యం, అజాగ్రత్త కారణంగా నిండు ప్రాణం బలి అయిందని విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు ఆరోపించారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కూడా ఉందని,ప్రతి బస్ కు ఒక సహాయకుడు ఉండాలి. చిన్నారి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని,నిబంధనలు పాటించని పాఠశాలను సీజ్ చేసి చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు మారవేణి రంజిత్ కుమార్,గాంతుల మహేష్, రాకేష్, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం నాయకులు రాకేష్, భాను డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులతో,విద్యార్థి సంఘాలతో ఆర్డీఓ,డీఈవో మాట్లాడుతూ పాఠశాలను సీజ్ చేస్తున్నామని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పోలీసు ఉన్నతాధికారులు నచ్చచెప్పి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని ఈ ఘటనకు కారణమైన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏది ఏమైనా నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి అయిందని, ఇకముందు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు.

## బాబును బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఎమ్మెల్యే



**తిరుపతి, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆహ్వానించారు. సోమ వారం సాయంత్రం అమరావతిలోని సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సమావేశమయ్యారు. అక్టోబర్ 4 నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని చంద్రబాబు నాయుడుని ఆయన కోరారు. బ్రహ్మోత్సవాల మొదటి రోజు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వస్తానని చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేకి తెలిపారు. ఈ సమావేశంలో ఆరణి మదన్ పాల్గొన్నారు.

## ముగిసిన రథయాత్ర... ప్రారంభం కానున్న శరన్నవరాత్రుల పూజలు

### ఆది వారాహి శక్తి టెంపుల్ ట్రస్ట్ వెల్లడి



**తిరుపతి, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** గతవారం వారాహి మహా రథయాత్రను తిరుపతి నుండి విశాఖపట్నం వరకు నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసామని, శ్రీ మహా రుద్ర వారాహి స్వామిజి తోపాటు అధ్యక్షులు రాధాకృష్ణ వర్మ కార్యదర్శి సుబ్రహ్మణ్యం రాజులు తెలియజేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ ఈ వారాహి మహా రథయాత్రలో మార్గం మొత్తం తమక సహకరించిన పోలీస్ అధికారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. విజయదశమిని పురస్కరించుకుని తిరుచానూరు ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రుల పూజా కార్యక్రమాలు అక్టోబర్ 2, 3వ తేదీలలో సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తామన్నారు. పాల్గొన్న వారికి మధ్యాహ్నం, సాయంత్రం ఉచిత భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా వారాహి రథయాత్ర చంద్రగిరి నుండి అనంతపురం వరకు రెండవ దశలో ఉంటుందని తెలియజేశారు.

## పీవీ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**మేడ్చల్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని పాపారాయ విద్యా నికేతన్ లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చక్కని పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో సందడి చేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ అనేది ఎంతో ముఖ్యమైనదని అన్నారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే మన సంప్రదాయాలను ఆచారాలను తెలియజేయాలని సూచించారు. సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం రామేశ్వర్ రెడ్డి, నరసింహులు గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి శ్రీ కొత్తమ్మ తల్లి ఉత్సవాలు

### ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి అచ్చన్నాయుడు



**శ్రీకాకుళం, సెప్టెంబరు 30 (నిఘా న్యూస్):** భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరజిల్లుతున్న శ్రీకొత్తమ్మ తల్లీ ఉత్సవాలు ఈ ఏడాది రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించింది. అదే స్థాయిలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం పూనుకుంది. అక్టోబరు ఒకటవ తేదీ మంగళవారం నుండి మూడు రోజుల పాటు గురువారం వరకు జాతర జరుగనుంది. కొత్తమ్మతల్లీ ఉత్సవాలను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ అధికారులు ఘనంగా జరుపనున్నారు. మూడు రోజులు పాటు భక్త జన సందోహం మధ్య అత్యంత కోలాహలంగా జరిగే ఉత్సవాలకు మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు అన్ని శాఖల అధికారులతో సమీక్షించి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఏఎస్పీ పర్యవేక్షణలో ఎనిమిది మంది సిఐలు, 23మంది ఎస్ఐలు, నాలుగు వందల మంది పోలీసులతో వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. ఆలయం వద్ద క్యూలైన్లు, విద్యుత్ దీపాలంకరణ చేపట్టారు. కొత్తమ్మ తల్లీ ఉత్సవాలు సందర్భంగా కోటబొమ్మాళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలను మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు సోమవారం ప్రారంభించారు. యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించుటకు క్రీడలు ఉపయోగపడతాయని మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు అన్నారు. కొత్తమ్మతల్లీ ఉత్సవాలను రాష్ట్ర స్థాయిలో వైభవంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## సిద్దుల గుట్టలో మంత్రి జూపల్లి పూజలు

### ఆలయ అభివృద్ధి కోసం 50లక్షలు ఇస్తామన్న మంత్రి జూపల్లి



**ఆర్మూర్, సెప్టెంబర్30 (నిఘా న్యూస్):** నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆర్మూర్ పట్టణంలోని సిద్దులగుట్టపై కొలువైన శ్రీ నవనాథ సిద్ధేశ్వర స్వామి వారిని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం నుంచి 50 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గాల ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్



**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి పరిశీలించారు. జిల్లా ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించిన అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆసుపత్రి నందు గల వివిధ వార్డుల యందు రోగులను కలసి వైద్యసేవలు అందుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం నందు ఆసుపత్రిలో ఉన్నటువంటి వైద్యపరికరాలు రోగులకు అందిస్తున్న వైద్యసేవలు సదుపాయాల గురించి తెలుసుకొని ప్రొద్దుటూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని అన్నిరకాలుగా ఉన్నత సదుపాయాలతో అభివృద్ధి పరుస్తామని చెప్పారు. తాను పుట్టి పెరిగిన ఊరును, ముఖ్యంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఆరోగ్య శాఖ కు అన్నీ విధాలా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

- చేనేత సహకార సంఘాలకు 12 సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించలేదు
- రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మి నర్సయ్య

**మోత్కూరు, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** మోత్కూర్ మున్సిపాల్టీలోని చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో 79 వ సాధారణ మహాసభను సోమవారం నిర్వహించారు. సంఘ అధ్యక్షులు జల్ది రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాశి కంటి లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు 12 సంవత్సరాలుగా నుండి ఎలక్షన్లు నిర్వహించలేదని వెంటనే ఎలక్షన్లు నిర్వహించాలని, జియోటాగ్ ఉన్న చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకం పునరుద్ధరించాలని, చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ మాఫీ చేయాలని అన్నారు. చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు కూడా మాఫీ చేయాలని, చేనేత మిత్ర పథకం కింద చేనేత కార్మికులకు అనుబంధ కార్మికులకు కలిపి రూ.5 వేలు వారి అకౌంట్లో జమ చేయాలని కోరారు. చేనేత కార్మికులకు చేనేత బీమా పథకం కింద రూ.10లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్య




క్రమంలో గుండాల చేనేత సహకార సంఘం అధ్యక్షులు దుడుక ఉప్పలయ్య, రహీం ఖాన్ పేట సంఘం అధ్యక్షులు కొక్కుల సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు గంగుల రాములు, ఉపాధ్యక్షులు చుంచు లక్ష్మయ్య, కార్యదర్శి గంగుల నర్సయ్య, కార్యవర్గ సభ్యులు కూరపాటి రాములు, మహేశ్వరం మురళి, పోచం సాయమ్మ, వంగరి ధనమ్మ,సహకార సంఘం మేనేజర్ వేముల నర్సయ్య, దోర్న గోపయ్య తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలోనూ అందుబాటులోకి రాని డిసి

### ఉప్పల్ సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో తూతూ మంత్రంగా ప్రజావాణి

**ఉప్పల్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** ప్రభుత్వం ప్రజల ఫిర్యాదులు నేరుగా ఉన్నతాధికారులకు విన్నవించుకునేందుకు ఫిర్యాదు చేసేందుకు ఎంతో సదుద్దేశంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహిస్తోంది.కానీ ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఉండవలసిన సర్కిల్ డిసి ఆంజనేయులు, అన్ని శాఖలు ఉన్నతాధికారులు అందుబాటులో ఉండడం లేదు. ఏదో నామాత్రంగా ఒకరిద్దరు అధికారులు మాత్రమే ఉంటున్నారు. వారు కూడా ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి స్పందన లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓ వైపు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక డిసి, అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు అందుబాటులో ఉండాలని ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు ఉన్నప్పటికీని ఉప్పల్ సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలకు అందుబాటులో ఉండవలసిన ముఖ్యమైన అధికారి డిప్యూటీ కమిషనర్ అందుబాటులో ఉండడం లేదు. ఏదో ఒక కార్యక్రమం అంటూ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు ఉన్నాయి.ఒఆ దీనివలన ప్రజలకు సరైన స్పందన రావడం లేదు ఏదో తూతూ మంత్రంగా ఒకరిద్దరు అధికారులు నామాత్రంగా ఉంటున్నారు. దీనివల్ల సామాన్య ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఎంతో ఆతృతంగా ప్రజావాణిలో అయినా,




ఉన్నతాధికారులు అందుబాటులో ఉంటారని తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తున్న ప్రజలకు ప్రజావాణిలో అధికారులు అందుబాటులో లేకపోవడం వలన తీవ్ర ఆవేదన అసంతృప్తిని తెలిపారు. ఇప్పటికైనా ఈ విషయమే గ్రేటర్ కమిషనర్, జోనల్ కమిషనర్ లు స్పందించి ఉప్పల్ సర్కిల్ అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వాలని సామాన్య ప్రజలు ప్రజా ప్రతినిధులు కోరారు.

## పర్మిషన్ ఇచ్చుడు... ప్రక్షాళన పేరుతో దోచుడు

### నాలాలపై చెరువు కట్ట ఆనుకొని ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు



**ఇల్లందు, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో మున్సిపల్ రెవిన్యూ ఇరిగేషన్ శాఖలో పదిమందికి ఆదర్శంగా ఉండాల్సిన హోదాలో ఉన్న అధికారులు అధికార పార్టీ నేతలు హుకుం జారీ చేయగానే జీ హుజూర్ అంటూ పకృతి పర్యావరణ ఆక్రోషణకు గురయ్యే పనులు సైతం చేస్తున్నారనే ఆరోపణలు అనేకం. మున్సిపాలిటి పరిధిలో స్లమ్ యాక్ట్ నాలాలపై చెరువు కట్ట ఆనుకొని మొదలు నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు. డ్రైనేజీలు నాలాలను మూసి అడ్డదారిలో నిర్మింప చేశారని అలాంటివి వందకు పైగా ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అట్టి నిర్మాణాలపై ఎలాంటి ఫోకస్ పెట్టకుండా కాలయాపన చేస్తూ నిర్మాణాలను తొలగించకుండా ప్రక్షాళన పేరుతో దోచేస్తున్నారని తీవ్ర స్థాయిలో ఆగ్రహిస్తున్నారు. పట్టించుకోవలసిన పాలకవర్గమే తప్పు దోవలో నిర్మాణాలు చేపడుతుండటం విడ్డూరంగా ఉందంటున్నారు. అధికారుల పని తీరుతో రాబోవు కాలంలో లోతట్టు నివాస ప్రజలపై ప్రమాదం పొంచి ఉందంటున్నారు.అధికారులు అడ్డగోలుగా అతి ఉత్సాహంగా ఇచ్చిన పర్మిషన్ల కారణంగా ఇవాళ రెండు మూడు వార్డులు మాత్రమే నీట మునిగాయని భవిష్యత్తులో బుగ్గ వాగు లోతట్టు ప్రాంతాలలోని అనేక వార్డులపై ప్రభావం పెద్ద ఎత్తున చూపుతుందంటున్నారు. ప్రతి సంవత్సరం బుగ్గవాగు ప్రక్షాళన పేరుతో వచ్చిన నిధులను. సక్రమంగా వినియోగించకపోవడంతో అనేక అనర్థాలకు పాలకవర్గం అధికారులు కారకులుగా నిలుస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో హడావుడి చేస్తూ ప్రజాధనాన్ని వృధా చెయ్యడంలో వారికి వారే సాటి అంటున్నారు. ఉత్తమ మున్సిపాలిటీగా ప్రశంస పత్రాలు అందుకోవడం కాదు, ఆచరించి ఆచరణలో పెట్టాలంటున్నారు. పకృతి పర్యావరణానికి హాని తలపెట్టని పనులను నిలువరిస్తే ఎలాంటి నష్టాలు వాటిల్లవు అంటున్నారు. అధికారులు వారి వారి శాఖలకు భ్రష్టుపట్టించేల తయారయ్యారని అలాంటి వారిపై జిల్లా అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికలు కోరారు.

## సక్రమంగా కిస్తులు కట్టిన రైతులకు సన్మానం

### రైతు సహకార సంఘం 55వ మహాజన సభ సమావేశం



**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 30(నిఘా న్యూస్):** బాటసింగారం రైతు సేవా సహకార సంఘం 55వ మహాజన సభ సమావేశం సోమవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని వైఎన్ఆర్ గార్డెన్‌లో సంఘం చైర్మన్ చేగూరి భరత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సంఘం వ్యవహారాలు జమా ఖర్చుల నివేదికను సంఘం మేనేజర్ ఐలేష్ యాదవ్ సభ్యులకు చదివి వినిపించారు. సంఘం పరిధిలో పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ 40శాతం రైతులకే రుణమాఫీ జరిగిందని ఇంకా 60 శాతం రైతులకు రుణమాఫీ కాలేదని అందరికీ రుణమాఫీ జరిగేలా చూడాలని రైతులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ భరత్ కుమార్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ పథకం కింద సంఘం నుండి 641సభ్యుల పంట రుణాలు ప్రభుత్వానికి పంపడం జరిగిందని ఇందులో 252సభ్యుల పంట రుణాలు సభ్యుల ఖాతాలలో జమైందని ఇంకా 389 మంది సభ్యుల పంట రుణాలు ప్రభుత్వం నుండి సభ్యులకు రావాల్సి ఉందని తెలిపారు. పంట రుణాలు తీసుకున్న రైతులు 641 మందిలో లక్ష లోపు రుణాలు తీసుకున్న రైతులు ఎక్కువగా ఉన్నారని వారిలో సగం మంది కూడా రుణమాఫీ జరగలేదని విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి రైతులందరికీ రుణమాఫీ జరిగేలా చూస్తామని అన్నారు. సంఘం పరిధిలోని సక్రమంగా కిస్తులు కట్టిన 21 గ్రామాల ఉత్తమ రైతులను గుర్తించి వారిని శాలువా జ్ఞాపికలతో సత్కరించారు. మిగతా రైతులు కూడా వారిని ఆదర్శంగా తీసుకుని రుణాల సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని చైర్మన్ భరత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ నార్లకొండ మల్లమ్మ సంఘం డైరెక్టర్లు మేనేజర్ జక్కుల ఐలేష్ వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భీమలింగం కత్వ ను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

### మూసి ప్రక్షాళన పట్ల సర్వత్రా హర్షం



**వలిగొండ, సెప్టెంబరు 30(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం వద్ద బీమలింగం కత్వ ను కాల్వను ఇరిగేషన్ అధికారులతో పరిశీలించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మూసీ నదిని ప్రక్షాళన చేసేందుకు తెలంగాణ సర్కార్ శ్రీకారం చుట్టింది గత 40ఏళ్లుగా మూసీని ప్రక్షాళన చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఈ బాధల నుంచి మూసీ పరివాహక ప్రజలకి విముక్తి కలిగేలా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. వలిగొండ మండలం సంగెం వద్ద ఉన్న బీమలింగం కత్వ నుండి వచ్చె కాల్వను పోద్దటూరు, నాతళ్ల గూడెం, వలిగొండ, వెలువర్తి, మొగిలిపాక, చిత్తాపురం ముద్దాపురం, గ్రామాల వద్ద పరిశీలించి రైతులకు సాగునీరు అందించుటకు కాల్వ మరమ్మత్తులు చేయుటకు ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించారు.

## నష్టపరిహారం పంపిణీ చేసిన విద్యుత్ శాఖ

### మృతుడి కుటుంబానికి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందిన నల్లా సాయి కుమార్ కుటుంబానికి విద్యుత్ శాఖ తరఫున మంజూరైన ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కుని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అందచేశారు. అనంతరం గుమ్మడిదల మండలం అన్నారం, జిన్నారం మండలం లక్ష్మీపతిగూడెం గ్రామాల్లో ఇద్దరు రైతులకు చెందిన రెండు బర్రెలు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, 40వేల రూపాయల చొప్పున 80వేల రూపాయలు నష్ట పరిహారం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ మాజీ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, విజయ్ భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, షేక్ హుస్సేన్, విద్యుత్ శాఖ ఏడిలు దుర్గాప్రసాద్, శ్రీకాంత్, ఏఈలు రాజు, అనంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కేసులు పెడుతున్నరు... కానీ సాక్ష్యాలు మరుస్తున్నరు

### ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మెన్ వెంకటయ్య

**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 30 (నిఘా న్యూస్):** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసినప్పుడు వాటికి అవసరమైన సాక్ష్యాలను ప్రవేశపెట్టి కోర్టులో కేసులకు న్యాయం జరిగేలా చూడాలని ఎస్సీ,ఎస్టీ కమీషన్ ఛైర్మన్ వెంకటయ్య పోలీసు శాఖవారిని కోరారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ వెంకటయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. కాని కేసుకు అవసరమైన సాక్ష్యాలను సరైన విధంగా సేకరించి కోర్టులలో బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు శాఖ వారు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి వాటిని తక్షణమే పరిష్కరించి బాధితులకు వెంటనే న్యాయం చేయాలని ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వం చేపట్టే పౌరహక్కుల రక్షణ చట్టం (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్) – పీసీఆర్), అట్రాసిటీ నివారణ చట్టం (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ – (పీవోఏ) చట్టాలను ఖచ్చితంగా అమయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు ఉన్న కేసుల వివరాలు వాటి పురోగతిని ఛైర్మన్ అడిగి తెలుసుకొన్నారు. ఈ కేసులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఏమాత్రం పెండింగ్ ఉంచరాదని ఆయన సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కేసులపై విచారణ చర్యలను వేగవంతం చేసి సకాలంలో బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీంతో పాటు అధికారులు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయిన వెంటనే విచారణ దశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఈ విషయంలో కేసులు నమోదైన వెంటనే త్వరితగతిన దర్యాప్తు ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులు వారి వారి సమస్యలను ఛైర్మన్ కు విన్నవించుకోగా, ఛైర్మన్ స్పందిస్తూ సమస్యలను




వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి కోటిరెడ్డి, బాలానగర్ డిసిపి సురేష్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు, జిల్లా ఏస్సీ,ఏస్టీ కమీటీ మెంబర్లు వెంకటేష్, ధనరాజ్ నాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com